## వరిలో సుడిదోమ నివారణకు మెట్రోజిన్ మందు

పరవాడ,నవంబర్9, ప్రభాతవార్త



వరి పొలాల్లో సుడిదోమ, కాండం తొలుచు పురుగులత నిర్మూలనకు పై మెట్రోజిన్ మందును వ్యవశాయ అధికారుల సూచనలు మేరకు ఉపయోగించాలని అనకాపల్లి డాట్ సెంటర్ వ్యవశాయ శాస్త్రవేత్త డాక్టర్ ప్రదీప్‌కుమార్ అన్నారు. బుధవారం మండలంలోగల తాణాంలో రైతుల వరి పైరుకు సుడిదోమ, కాండంతొలుచు పురుగు పట్టడంతో వాటిని వ్యవశాయ శాస్త్రవేత్త డాక్టర్ ప్రదీప్‌కుమార్,కృషి విజ్ఞాన కేంద్రం హరిపురం శాస్త్రవేత్త డాక్టర్ శ్రీహరిరావులు పరిశీలించారు. ఈసందర్భంగా వారు రైతులకు సూచనలు చేస్తు ప్రస్తుతం ఉన్న తెగుళ్ల నివారణకు వరి పైరుకు గాలి తగిలేటట్లు చూసి నీరు పూర్తిగా తొలగించి పై మెట్రోజిన్ అనే మందును ఎకరానికి 120 గ్రాములు చొప్పున పిచికారి చేయాలని సూచించారు. శాస్త్రవేత్తలతో బాటు పరిశీలనకు వచ్చిన మండల వ్యవశాయ అధికారి సిహెచ్ చంద్రావతి మాట్లాడుతు పంటల్లో ఏమైనా చీడపీడలను గమనిస్తె ముందుగా ఆర్బీకే సిబ్బందిని లేదా మండల వ్యవసాయ శాఖ కార్యాలయంలో సంప్రదించి అవసరమైన మందులు మాత్రమే వాడాలని రైతులకు సూచించారు. ఈకార్యక్రమంలో వ్యవశాయ విస్తరణాధికారి మూర్తి, తాణాం రైతు బరోసా కేంద్రం వ్యవశాయ సహాయకులు జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## అడవిపందిని చూసి పరుగెత్తిన మహిళలకు గాయాలు

కొయ్యూరు, నవంబర్9, ప్రభాతవార్త



కట్టెలకనివెళ్లిన నలుగురు మహిళలు అడవిపంది అకస్మాత్తుగా అటు వైపురావడంతో ప్రాణభయాందోళనతో పారిపోయి, ఒరకలోపడి గాయాల పాలైన సంఘటనిది. వివరాలిలా ఉన్నాయి. మండలంలోని మర్రివాడ పంచాయితీ, సాకులపాలెం గ్రామానికి చెందిన వి.వెంకటలక్ష్మి, వి.లోవలక్ష్మి, వి.కుమారి, వి.అన్నపూర్ణ మొదలగు ఒకేకుటుంబానికి చెందిన నలుగురుమహిళలు బుధవారం మధ్యాహ్నం దగ్గరలోనికి అడవిలోనికి కట్టెలకనివెళ్లగా అటువైపుగా ఊరకుక్క ఓ అడవిపందిని వెంటపడి తరుముకురావడంతో ఇది చూసిన మహిళలు ఆ అడవిపంది తమపైన దాడిచేస్తుందేమోనన్న భయాందోళనతో పరుగెడుతూ ఓ ఒరకలోనికి దూకేయడంతో గాయాలపాలయ్యారు. వీరిలో వెంకటలక్ష్మి చేతిపై తీవ్రగాయమవగా, మిగతావారు స్వల్పంగా గాయాలపాలయ్యారు. కాగా గాయపడిన మహిళలను కుటుంబీకులు రాజేంద్రపాలెం ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించి వైద్యచికిత్స చేయించారు.

## ఎస్టీ, ఎస్సీ సంక్షేమ సమావేశంలో అరకు ఎంపి మాధవి

కొయ్యూరు, నవంబర్9, ప్రభాతవార్త



బుధవారం ఢిల్లీలోని పార్లమెంటు కమిటీ హౌస్‌లో జరిగిన షెడ్యూలు తెగలు, షెడ్యూలుకులాల సంక్షేమ కమిటీ సమావేశంలో అరకు పార్లమెంటుసభ్యురాలు గొడ్డేటిమాధవి పాల్గొన్నారు. ఈ సమావేశంలో ప్రధానంగా ప్రభుత్వ ఆర్థికసంస్థలలో రిజర్వుబ్యాంకు ఆఫ్ ఇండియా సహా అన్ని బ్యాంకులలోనూ, అలాగే ప్రభుత్వబీమా సంస్థలలోనూ షెడ్యూలుతెగలకు, షెడ్యూలుకులాలకు అమలుచేస్తున్న రిజర్వేషన్ల విధానంపై చర్చ సాగగా, ఇందులోపాల్గొన్న ఎంపి మాధవి తన అభిప్రాయాలను, అభ్యంతరాలను వ్యక్తంచేస్తూ, పలుసూచనలు చేసారు.

## సరమండ, దద్దుగులలో ఆర్ఓఎఫ్ఆర్ పట్టాల పంపిణీ

కొయ్యూరు, నవంబర్9, ప్రభాతవార్త



బుధవారం మండలంలోని శరభన్నపాలెం పంచాయితీ సరమండ, దద్దుగుల గ్రామాల్లో వైసిపియువనేత, అరకుఎంపి గొడ్డేటిమాధవి సోదరుడు గొడ్డేటి మహేష్ చేతులమీదుగా గిరిజనరైతులకు ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలను పంపిణీచేసారు. సుమారు 71మంది అర్హులైన రైతులకు పట్టాలను పంపిణీచేసిన అనంతరం వైసిపినేత గొడ్డేటిమహేష్ మాట్లాడుతూ ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలను అందించిన సిఎంజగన్‌కు అంతా రుణపడి ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలోఎంపిటిసి లోకుల సోమగాంధీ, సర్పంచ్ కిముడుసత్యనారాయణ, విఆర్వో వెంకాయమ్మ, మాజీసర్పంచ్ త్రిమూర్తులు తదితరరైతులు పాల్గొన్నారు.

## కొయ్యూరు గురుకులంలో వనభోజన మహోత్సవం

కొయ్యూరు, నవంబర్9, ప్రభాతవార్త




బుధవారం కొయ్యూరు గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో వనభోజనమహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎంపిపి బడుగు రమేష్‌బాబు, కొయ్యూరుసర్పంచ్ మాకాడబాలరాజు, వివిధప్రభుత్వ శాఖల, వివిధపాఠశాలల సిబ్బంది ముఖ్యఅతిథులుగా పాల్గొనగా ఆతిథ్య గురుకులపాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, వైస్‌ప్రిన్సిపాల్ మోహన్, ఉపాధ్యాయులు,సిబ్బంది శేఖర్, కెవిఆర్‌మూర్తి, అప్పలనాయుడు, శ్రీధర్, చక్రధరరావు, వలసయ్యపడాల్, పిడి రామారావు, పిఇటి లక్ష్మణ్ తదితరులు విందు అందించారు. ఈ సంధర్భంగా విద్యార్థులు చేసిన నృత్యాలు అతిధులను ఆకట్టుకున్నాయి.

## క్రియాశీల కార్యకర్తలకు జనసేన అండగా నిలుస్తుంది

### రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మిరెడ్డి శివశంకర్

గొలుగొండ నవంబర్ 9, ప్రభాతవార్త

జనసేనా పార్టీ క్రియాశీల కార్యకర్తలకు అండగా నిలుస్తుందిని పార్టీ ప్రధాన కార్యదర్శి తమ్మిరెడ్డి శివశంకర్ అన్నారు. నర్సీపట్నం నియెజకవర్గ జనసేన పార్టీ సమన్వకర్త రాజాన సూర్యచంద్ర అధ్వర్యలలో అనకాపల్లి జిల్లా గొలుగొడ మండలం పాత కృష్ణాదేవిపేటలో ఇటీవలే ప్రమాదంలో మృతిచెందిన జనసేనా కార్యకర్త శివకు నిర్వహించిన సంస్మర్ణ సభలో పాల్గొని ప్రశింగించారు. పార్టీ అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ అన్ని విదాల కార్యకర్తలకు అండగా నిలుస్తు పార్టీ కోసం పనిచేసిన క్రీయాశీల కార్యకర్తలు కుంబాలను అందుకుంటన్నారని అన్నారు. అలాగే ప్రస్తుత రాజీకీయాలు ప్రభుత్వ విధానంతో ప్రజలు విసిగిచెందతున్నారని,కక్షలు కార్పణ్యాలతో జ్రలను వేదిస్తున్నారని ఏద్దేవా చేసారు. రాష్ట్రంలో రావణకాష్టం నడుస్తుందిన కుదిరితే కేసులు పెట్టడం,లేకపోతే హత్యలు చేయడం అదికుదరక పోతే పోలీస్ ప్రయెగం చేయడం తప్ప రాష్ట్ర అర్ధికి సామాజిక పరిస్థితులను సక్కదిద్దే ప్రయత్నం మూడున్నర ఏళ్ళలో ఏనాడు చేయలేదన్నారు. ఇదే తీరుతో పలించుకుపోతే మిగిలేది గుంతలు,అప్పులుగా వర్ణించారు. అనతరం బొలిశెట్టి సత్యనారాయణ ట్లాడుతూ పవన్ ముఖ్యమంత్రి అయ్యేవరకు జనసైనికులు అలుపెరుగని పోరాటం చేయాలన్నారు. అలాగే దేశంలో ఏపార్టీ అందించని సహయక సహకారం కార్యకర్తకలు జనసేన అందిస్తుదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏన్ని కుతంత్రాలు చేసినా వైసిపికి మరలా అధికారం దక్కదని ఇదే తీరుగా వ్యవహరిస్తు ప్రజలు చీకోడతారని విమర్శించారు. ప్రభుత్వ తీరును ప్రజలకు వివరించాలని కార్తకర్తలకు పిలుపునిచ్చారు. అనతరం అల్లూరి పార్కును సందర్శించి అల్లూరి గంటందోర సామాదులకు నవాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండ పార్టీ అధ్యక్షులు పూడి చక్రవర్తి,గండెం దొరబాబు,సీనియర్ నాయుకులు రేగుబల్ల సాంభశివ,నర్సీపట్నం టౌన్ అధ్యక్షుడు అద్దేపల్లి గణేష్,మల్లాడి శ్రీను,బైన మురళీ,లంక సత్యనారాయణ,ప్రసాద్,స్థానిక జనసేనా మఖ్యానాయుకులు,కార్యకర్తలు పాల్గోన్నారు.



## శరవేగంగా సమగ్ర భూ సర్వే

### మొదటి విడతలో 8రెవెన్యూల్లో..తహాశీల్దార్ ఆనంద్

గొలుగొండ, నవంబర్ 9 ప్రభాతవార్త



రైతుల భూములనలు సమగ్రంగా సర్వే నిర్వహించి నూతన విధానంలో హక్కు ప్రతాలు అందిస్తారని తాహాశీల్ధార్ జి అనందరావు అన్నారు. మండలంలో 8రెవెన్యూ గ్రామాల్లో భూ సర్దే పది టీములుగా సిబ్బంది సర్వే నిర్వహిస్తున్నారని అన్నారు. ప్రతీ రైతుకు మందస్తు సమాచారం అందించి భూమివద్దే రైతు సమక్షంలోనే సర్వే జపుతున్నామని అన్నారు. మెదటి విడతో జరిగే సర్వే పూర్తి అయిన తరువాత మరో ఏనిమిది రెవెన్యూల్లో సర్వే ఉంటుదన్నారు. రైతులు ఈఅవకాశాన్ని సద్వినియెగం చేసుకోవాలని సూచించారు. సిబ్బంది పూర్తి స్థాయిలో విచారణ చేసి అనతరం హద్దులు నిర్ణయిస్తారని తెలిపారు. అలాగే మంలంలో నాగన్నదోర పాలెం, పోలవరం, తాళ్ళచీడికాడ, కృష్ణాదేవిపేట, చీడిగుమ్మల, ఎఎల్‌పురం, లింగందోరపాలెం, ఏరకం పేట రెవెన్యూలో సర్వే కోనసాగుతున్నట్లు మండల సర్వేర్ చినబాబు తెలిపారు. సిబ్బంది అర్ఓలు అప్పారావు,జిఎస్అర్ స్వామి, ఎన్ రాజుబాబు, మెహన్‌దుర్గ, వివిఎస్ రాంబాబు సచివాలయం సర్వేర్లు,దిగువ సిబ్బంది పల్గోన్నారు.

## మండల రాజకీయ సీనియర్ నాయకులు గోపాత్రుడు మృతి

మాకవరపాలెం నవంబరు 9 ప్రభాతవార్త



మాకవరపాలెం మాజీ సర్పంచ్ రాజకీయ కురువృద్దులు రుత్తల గోపాత్రుడు(85) అనారోగ్యంతో తన నివాసంలో తుదిశ్వాష విడిచారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో ఉంటున్న గోపాత్రుడు మంగళవారం రాత్రి మాకవరపాలెంలో తన నివాసంలోనే తుది శ్వాష విడినట్లు తన కుమారులైన మండల వైఎస్సార్‌పార్టీ అధ్యక్షులు రుత్తల శ్రీనివాసు స్థానిక ఎంపిటిసి సభ్యులు రుత్తల సర్వేశ్వరరావు ధృవీకరించారు. మాకవరపాలెం మండలంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులుగా పలు పదవులు అనుభవించిన గోపాత్రుడు అప్పటి జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ ప్రస్తుత ఐటి శాఖ మంత్రి గుడివాడ గురునాధరావు వంటి నాయకులతో మంచి సహసంబాలు కలిగిన గోపాత్రుడి రాజకీయంగా మంచి పేరు సంపాదించారు. తంగేడు రాజులకు నమ్మకమైన నాయకుడుగా ఒకధశలో మాకవరపాలె ం మండలంలో కాంగ్రెస్ పార్టీ తరుపున రాజకీయం తనదైన శైలిలో రాణించారు. గోపాత్రుడు మాకవరపాలెం సర్పంచ్‌గా మండల వైస్ఎంపిపిగా పిఎసిఎస్ అధ్యక్షులుగా జిల్లా కాంగ్రెస్‌పార్టీ కార్యదర్శిగా పలు రాజకీయ,పార్టీ పదవులలో కొనసాగారు. మారీ రాజకీయ పరిణామాల నేపధ్యంలో గోపాత్రుడు వారసులుగా ఇద్దరు కుమారులు శ్రీనివాసు సర్వం వైసిపి పార్టీలో కొనసాగుతున్నారు. రుత్తల గోపాత్రుడు మరణవార్త విన్న మండలంలోని చుట్టుప్రక్కల గ్రామాలకు చెందిన అన్ని పార్టీనాయకులు ప్రజలు తరలివచ్చారు. ప్రధానంగా గోపాత్రుడు పార్థీవదేహాన్ని సెంట్రల్ బ్యాంక్ మాజీచైర్మన్ చంటిబాబురాజు ఎంపిపి రుత్తల సత్యనా ్నరాయణ మండల వైసిపి సీనియర్ నాయకులు పెట్ల బద్రాచలం టిడిపి మండలపార్టీ అధ్యక్షులు అర్.వై.పాత్రుడు టిడిపి సీనియర్ నాయకులు రుత్తల యర్రాపాత్రుడు తదితరులు పాత్రుడు మృతదేహం వద్ద నివాళి అర్పించి శ్రద్ధాంజిలి కట్టించారు.

### అడ్డురోడ్ జంక్షన్‌లో ఆర్టీసీ కాంప్లెక్సుతో పాటుగా

## సులాభ్ కాంప్లెక్సు ఏర్పాటు చేయాలి

నక్కపల్లి, నవంబర్ 9 ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా ఎస్‌రాయవరం మండలం అడ్డురోడ్డు జంక్షన్ జాతీయరహదారి ఆర్టీసీ కాంప్లెక్సు లేకపోవడం వల్ల ప్రయాణికులు రోడ్డుపైనే నిలబడి తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని వర్షం, ఎండలకు రోడ్డుపైనే నిలబడాల్సి వస్తుందని అంతేకాకుండా ఇక్కడ సులాభా కాంప్లెక్సు లేకపోవడం వలన మహిళలు విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నట్లు ప్రజారవాణా అధికారిణికి వినతిపత్రం ద్వారా సీపీఎం పార్టీనాయకులు తెలియచేసారు. యలమంచిలినుండి తునికి మధ్యలో ఈజంక్షనే పెద్దదని రోజుకు వేల మంది ఇక్కడనుండి ప్రయాణాలు సాగిస్తున్నట్లు తెలిపారు. ఈజంక్షన్ యొక్క ప్రాధాన్యతను ప్రయాణికుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని అడ్డురోడ్ జంక్షన్‌లో ఆర్టీసీకాంప్లెక్సుతో పాటుగా సులాబ్ కాంప్లెక్సు ఏర్పాటు చేయాలని ఈసంధర్భంగా తెలియచేసారు. ఈకార్యక్రమంలో సీపీఎం జిల్లాకార్యదర్శి వర్గసభ్యులు ఎంఅప్పలరాజు, జిల్లాకమిటీసభ్యులు అల్లురాజు, జిల్లానాయకులు కెఈశ్వరరావు వినతిపత్రం ఇచ్చిన వారిలో ఉన్నారు.

### ఎస్సీ కార్పోరేషన్ ద్వారా జిల్లాలో 21కాగా

## పేట నియోజకవర్గంలోనే 17మందికి రుణాలు

పాయకరావుపేటరూరల్, నవంబర్ 9 ప్రభాతవార్త



నాటుసారాపూర్తిగా విడనాడి సమాజంలో తలెత్తుకునే విధంగా జీవనోపాధిసాగించేందుకు ఎస్సీకార్పోరేషన్‌ద్వారా రాయితీమీద రుణాలు అందించే విషయంలో ఎన్‌ఫోర్సుమెంటు సిఐ తేజోవెంకటకుమార్ కృషి ఎంతో ఉందని ఆశాఖ అధికారులు తెలియచేస్తున్నారు. జిల్లాలో 21మందికి ఈతరహా రుణాలు మంజూరుకాగా వీటిలో ఒక్క పాయకరావుపేట నియోజకవర్గంలోనే 17మంది అర్హత పొందారు. నాటుసారా అదే వృత్తిగా జీవనోపాధిగా జీవించేవారిని సక్రమమైన మార్గంలో నడిపించేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టిసారించిన సంగతి తెలిసిందే. ఈనేఫధ్యంలో పాయకరావుపేట ఎన్‌ఫోర్సుమెంటు సిఐ తేజోవెంకటకుమార్ పేట నియోజకవర్గం ఎస్‌రాయవరం, నక్కపల్లి, పాయకరావుపేట ఈమూడుమండలాలలో నాటుసారా వ్యాపారాలు సాగిస్తూ కేసులలో చిక్కుకున్న వారు ఈవ్యాపారాలు విడనాడి ప్రత్యామ్నాయంగా సమాజం మెచ్చే వ్యాపారాలు చేసుకునే విధంగా అనేకమంది జాబితా రూపొందించి ప్రభుత్వానికి నివేదిక అందచేసారు. అంతేకాకుండా రాయితీపై రుణాలు అందించి వ్యాపారాల ద్వారా వారి జీవనోపాధి మెరుగుపరచే విధంగా తదేక దృష్టి సారించిన సిఐ తేజో ఎట్టకేలకు ప్రభుత్వంనుండి తొలిజాబితాగా 17మందికి రుణాలు అందించే విషయంలో సఫలీకృతులయ్యారు. ఈసంధర్భంగా సిఐ తేజోవెంకటకుమార్ మాట్లాడుతూ తాను పనిచేసే పరిధిలో నాటుసారా అరికట్టేందుకు శాయశక్తులా శ్రమిస్తున్నానని తెలిపారు. గతంలో మాదిరిగా కాకుండా నాటుసారా తయారీ అమ్మకాలు సాగించే వారిపై నిభందనల ప్రకారం కేసులు కఠినతరంగా ఉన్నాయన్నారు. కేసుల్లో చిక్కుకుని వారి జీవితాలు పాడుచేసుకోవడంతో పాటుగా వారి కుటుంబాలలో పిల్లలు కూడా అదే వృత్తి అలవడుతుందని దీంతో ఈతరహా వ్యాపారాలను అరికట్టేందుకు తానుచేసిన కృషి ఫలిస్తుందన్న నమ్మకం ఉందన్నారు. ఈవిషయంలో తమశాఖఉన్నతాధికారులు ఎంతగానో సహకరించారన్నారు. అలాగే ప్రభుత్వం రుణాలు అందించేందుకు మానవత్వంతో ముందుకు రావడం ఎంతో అభినందనీయమని సిఐ తేజోవెంకటకుమార్ ఈసంధర్భంగా తెలియచేస్తున్నారు.

## 10,400 లీటర్ల బెల్లంఊట ధ్వంసం

### 52 ప్లాస్టిక్ డ్రమ్ములు స్వాధీనం

పాడేరు,నవంబర్ 9,ప్రభాతవార్త

బుధవారం పాడేరు అడిషనల్ ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాలు మేరకు అసిస్టెంట్ ఎన్‌ఫోర్సుమెంట్ సూపరింటెండెంట్ డివిజి రాజు ఆధ్వర్యంలో పాడేరు ఎస్ఈబి స్టేషన్ సిబ్బంది డివిజనల్ టాస్క్‌ఫోర్సు సిబ్బంది మరియు హుకుంపేట ఎస్ఐ పోలీస్ సిబ్బంది ,స్పెషల్ పార్టీ పోలీసులతో కలిసి హుకుంపేట మండలం రాతులపుట్టు గ్రామ శివారు వద్ద దాడులు చేయగా 52 ప్లాస్టిక్ డ్రమ్ములతో 10,400 లీటర్ల బెల్లం ఊట ఉండగా వాటిని స్వాధీనం చేసకుకొని ధ్వంసం చేయడం జరిగిందని పాడేరు స్పెషల్ ఎన్‌ఫోర్సుమెంట్ బ్యూరో స్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎ.సంతోష్ తెలియజేసారు.ఈ బెల్లం ఊట కు సంబందించిన ఒక అనుమానితుడ్ని గుర్తించి కేసు నమోదు చేసామని సిఐ తెలిపారు.అంతే కాకుండా ఆ గ్రామంలో నాటుసారా నిర్మూలపై గ్రామస్తుల్లో అవగాహన కల్పించడం జరిగిందన్నారు.నాటు సారా తయారీ విక్రయాలు చట్టరీత్యా నేరమని అటువంటి వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని సిఐ సంతోష్ హెచ్చరించారు.

## నాడు-నేడులో ద్వారకానగర్ పాఠశాలకు రూ.12లక్షలు మంజూరు

చోడవరం, నవంబరు 9, ప్రభాతవార్త



చోడవరం ద్వారకానగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు నాడు-నేడు కార్యక్రమంలో 12లక్షల మంజూరయ్యాయి. ఈ నిధులతో స్కూలు ప్రహరీగోడ, ఫ్లోరింగ్ గ్రిల్స్, వంటగది రిపేర్ తదితర పనులు చేపట్టనున్నట్టు హెచ్‌ఎం కుంచా వెంకటలక్ష్మీ కమిటీ చైర్మన్ శిరీష ఉపాధ్యాయుడు ఈశ్వరరావు తదితరులు తెలిపారు.

### జాతీయ స్థాయి బేస్‌బాల్ పోటీలలో

## శ్రీప్రకాష్ విద్యార్థిని తనూజ ద్వితీయ స్థానం

పాయకరావుపేటరూరల్, నవంబర్ 9 ప్రభాతవార్త



పాయకరావుపేట శ్రీప్రకాష్ విద్యాసంస్థలో 10వతరగతి చదువుతున్న క్రరితనూజ జాతీయస్థాయి బేస్‌బాల్ పోటీలలో ద్వితీయస్థానం సాధించినట్లు ప్రిన్సిపాల్ మూర్తి తెలియచేసారు. పంజాబ్ రాష్ట్రంలో లూధియానా నగరంలో ఈపోటీలు జరిగినట్లు తెలిపారు. ఈజట్టులో ఆంధ్రప్రదేశ్ జట్టు తరుపున శ్రీప్రకాష్ విద్యార్థిని కర్రితనూజ పాల్గొనడం గర్వకారణంగా చెప్పారు. జాతీయస్థాయిలో ప్రతిభకనపరచిన విద్యార్థిని తనూజను సంస్థయాజమాన్యం నరసింహారావు, సంయుక్తకార్యదర్శి విజయప్రకాష్, ప్రధానోఫాధ్యాయులు దాసరిశ్రీనివాస్, వ్యాయామ ఉపాధ్యాయులు శివాజీ, అంజి, ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు అభినందనలు తెలియచేసారు.

## గంటపల్లిలో హెల్త్ క్లినిక్ ఫ్యామిలీ ఫిజిషియన్

### కాన్సెప్టు ప్రారంభం -82మందికి పరీక్షలు

పాయకరావుపేటరూరల్, నవంబర్ 9 ప్రభాతవార్త



డాక్టర్ వైఎస్సార్ హెల్తుక్లినిక్ ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్టును పాయకరావుపేట మండలం గుంటపల్లిగ్రామ సచివాలయంలో బుధవారం ప్రారంభించారు. జీసీ ఆర్‌ఫౌడేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు గెద్దంబుజ్జి సారధ్యంలో గ్రామసర్పంచ్ గెద్దంసుజాత, ఎంపీటీసీ పల్యాలసీతా రామవరలక్ష్మి ఆధ్వర్యంలో ప్రారంభించబడిన ఈకార్యక్రమంలో పేటపట్టణ పిహెచ్‌సి వైద్యాధికారి బివిద్యాసాగర్, 104వైద్యాధికారి రత్నశేఖర్ 82మందికి వైద్యపరీక్షలు నిర్వహించారు. బిపి. షుగర్‌తదితర వ్యాదులకు సంభందించి అలాగే దీర్ఘకాలంగా మంచాలకు పరిమితమైన రోగులను పరీక్షించి మందులు అందచేసారు. అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీలు చేసి 4డిఎస్ పరీక్షలు నిర్వహించి ఇందుకు సంభందించిన సూచనలు అందచేసారు. ఈకార్యక్రమంలో పర్యవేక్షకులు ఇవో పివిరమణ, హెల్తు సూఫర్ వైజర్ ఎంనాగేశ్వరరావు, ఎంఎల్‌హెచ్‌పి సోనీ, సచివాలయం హెల్తుసెక్రటరీ గారాపుష్పలత, ఎంపిహెచ్ఎ చక్రవర్తి, ఆశాలు ఎం వెంకటలక్ష్మి, 104డ్రైవర్ ఎంకృష్ణంరాజు ఉన్నారు.

## చిలకపేటలో రూ.19.55 లక్షలతో వాటర్ సప్లైలైన్లకు శంకుస్థాపన

విశాఖపట్నం, నవంబర్ 9, ప్రభాతవార్త



39వ వార్డు, చిలకపేటలో రూ.19.55 లక్షలతో వాటర్ సప్లైలైన్లకు బుధవారం ఉదయం విశాఖ దక్షిణ నియోజకవర్గం గణేష్‌కుమార్ చేతులుమీదుగా శంకుస్థాపన చేశారు. చిలకపేట ప్రాంతంలో ఏపీ ఈపీడీసీఎల్ అధికారులు అండర్ గ్రౌండ్ కేబుల్స్ వేసిన సమయంలో వాటర్ సప్లై లైన్లు పాడై... త్రాగునీరు కలుషితమవుతుందంటూ 'గడప గడపకూ మన ప్రభుత్వం' కార్యక్రమం సందర్భంగా స్థానికులు ఎమ్మెల్యే వాసుపల్లి దృష్టికి తీసుకొనివచ్చారు. తక్షణం చర్యలు చేపట్టాల్సిందిగా ఎమ్మెల్యే వాసుపల్లి, జీవీఎంసీ వాటర్ సప్లై అధికారులను ఆదేశించారు. దీనికి స్పందించిన అధికారులు... వాటర్ సప్లై లైన్ల ఏర్పాటుకు శంకుస్థాపన చేయించారు. ఈ కార్యక్రమంలో శ్రీకనకమహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానం ఛైర్మన్ కొల్లి సింహాచలం, స్థానిక కార్పొరేటర్ సాధిక్, సౌత్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ముజీఫ్‌ఖాన్, వైఎస్సార్‌సీపీ నాయకులు తిత్తి కృష్ణ, సూరాడ తాతారావు, రమణమ్మ, మాధురి, దూడ తాతారావు, బాబ్జి, ఆదినారాయణ, అనిల్‌కుమార్, సచివాలయ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## నూతనంగా వాహనాలను ప్రారంభించిన మేయర్, కమిషనర్

విశాఖపట్నం, నవంబర్ 9, ప్రభాతవార్త



జీవీఎంసీ జోనల్ కమిషనర్ల కోసం నూతనంగా కొనుగోలు చేసిన బోలేరా వాహనాలను బుధవారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, కమిషనర్ రాజాబాబుతో కలసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారిరువురు మాట్లాడుతూ, జీవీఎంసీ జోనల్ కమిషనర్లకు నూతనంగా 8 బొలేరా వాహనాలను కొనుగోలు చేసామని, వీటిని ప్రతి జోన్‌కు జోనల్ కమిషనర్లకు కేటాయించామని తెలిపారు. ప్రస్తుతమున్న వాహనాలు 2011లో కొన్నారని, అవి అధికంగా మరమ్మతులకు గురవుతున్నాయని, వాటి స్థానంలో నూతనంగా వాహనాలను కొనుగోలు చేశామని తెలిపారు. వీటిని జీవీఎంసీ సాధారణ నిధుల నుంచి రూ.80 లక్షలతో కొనుగోలు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ ఫ్లోర్ లీడర్ బానాల శ్రీనివాసరావు, ఎస్ఇ కృష్ణారావు, ఈఈ సుబ్బారావు, డిఈ శ్రీరామ్మూర్తి, మెకానికల్ ఇంజనీరింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ వారోత్సవాల నిర్వహణపై కమిటీ సమావేశం

పాయకరావుపేట, నవంబర్ 6 ప్రభాతవార్త

ఈనెల 14నుండి 21వతేదీవరకూ నిర్వహించనున్న 55వ గ్రంథాలయ వారోత్సవాల నిర్వహణపట్ల పాయకరావుపేట శాఖాగ్రంథాలయంలో ఆదివారం కమిటీసభ్యులు గ్రామపెద్దలు ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించినట్లు గ్రంథాలయాధికారి వామాలలక్ష్మణరావు తెలియచేసారు. ఈసందర్భంగా బాలలదినోత్సవం పుస్తక ప్రదర్శన, కవిసమ్మేళనం, మహిళాదినోత్సవంతోపాటు పలు పాఠశాలల విద్యార్థులకు వివిధ అంశాలపై వ్యాసరచన వక్తృత్వం చిత్రలేఖనం క్విజ్ క్రీడలు వంటి పలుపోటీలను నిర్వహించడం జరుగుతుందని వామాల తెలిపారు. ఈనెల 21వతేదీన ముగింపుసమావేశం నిర్వహించి విజేతలకు బహుమతులు అందచేస్తారని అన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎన్‌వివిఎస్ ఆచార్యులు, రామకృష్ణ, సాయికుమార్, గ్రంథాలయ అభివృద్ధికమిటీసభ్యులు దాతారం జోగారావు, ఆర్‌వి రత్నం, ఎన్‌సత్యనారాయణ, అచ్చుతరావు, సీతారామమూర్తి, బొడనకుర్తి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## నాన్ షెడ్యూల్డ్ ఏరియాని అయిదవ షెడ్యూల్డ్‌లో చేర్చాలి

చోడవరం, నవంబరు 9, ప్రభాతవార్త

రాష్ట్రంలో 5వ షెడ్యూల్ ఏరియాలో చేర్చేందుకు గుర్తించిన నాన్ షెడ్యూల్ ఏరియా ఆదివాసీ గ్రామాలను 5వ షెడ్యూల్‌లలో చేర్చాలని డిమాండ్ చేస్తూ బుధవారం ఆర్కి స్వచ్ఛంద సంస్థ పెంట్రల్ ఆఫీస్ చోడవరంలో ఏపీ ఆదివాసీ హక్కుల సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏపీ కల్యాణ్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా పూర్వపు వైస్ చాన్సలర్ ముర్రు ముత్యాలనాయుడు, ఆర్కి స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ ప్రసాద్, అంబేద్కర్ దళిత సంఘం అధ్యక్షుడు విశిష్ట అతిథి దేముడు మాస్టారు రిటైర్డ్ ఆర్‌జెడీ తిరుపతిరావు పాల్గొని మాట్లాడారు. అనకాపల్లి జిల్లాలో చోడవరం మాడుగుల నర్సీపట్నం నియోజకవర్గాలలో 9మండలాల్లో వున్న నాన్ షెడ్యూల్ గ్రామాలను 5వ షెడ్యూల్‌లో చేర్చాలని అలాగే 1950 నుంచి షెడ్యూల్ ఏరియాకు చెందకుండా మిగిలి వున్నాయి. 1976లో అప్పటి ముఖ్యమంత్రి జలగం వెంగళరావు మిగిలి వున్న షెడ్యూల్ ఏరియాను తయారు చేసిన నివేదిక అప్పట్లో ఆగిపోయింది. 192-21లో గుర్తించిన ఆదివాసీ గ్రామాలను షెడ్యూల్ ఏరియాలో చేర్చాలని ప్రస్తుత ప్రభుత్వం ఇటీవల అమరావతిలో జేఏసీ మీటింగ్ ఉపముఖ్యమ ంత్రి బూడి ముత్యాలనాయుడు, గిరిజన సంక్షేమశాఖ మంత్రి వీడిక రాజన్నదొర అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో నాన్ షెడ్యూల్ ఏరియాని 5వ షెడ్యూలలో చేర్చేందుకు నవంబరు 15వ తేదీ లోపల పంపాలని ప్రభుత్వం కోరింది. ఇందుకు అనకాపల్లి జిల్లాలో వున్న మా ఆదివాసీలకు న్యాయం జరిగే విధంగా ప్రభుత్వ పెద్దలు అధికారులు చర్యలు తీసుకోవాలని సభాముఖంగా తెలియజేశారు. గతంలో రాజశేఖర్‌రెడ్డి బస్సు యాత్ర చేస్తుండగా వారిని కలిసి వినతిపత్రం ఇవ్వగా ప్రభుత్వం వచ్చిన వెంటనే న్యాయం చేస్తామని అలాగే ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్ కు కూడా వినతిపత్రం ఇచ్చామని తెలియజేశారు. ప్రభుత్వ పరంగా రావలసిన రాయితీలు సుమారు 75సంవత్సరాలుగా రాజ్యాంగం కల్పించిన షెడ్యూలలో ఏరియా హక్కులు పొందలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని రకాల హక్కులు కల్పించడానికి 5వ షెడ్యూలలో చేర్చాలని కోరారు. లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపట్టక తప్పదని తెలిపారు. కార్యక్రమంలో చోడవరం, మాడుగుల, నర్సీపట్నం తొమ్మిది మండలాల ప్రతినిధులు గంగరాజు, రాజేష్, లక్ష్మణ్, భాస్కర్, శ్రీణు, రాము, పోతురాజు, కృష్ణ, పోతురాజు, దేముడు, చిట్టిబాబు, చిన్న అప్పారావు, దేముళ్లు, రాము, రాజు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## ఏనుగురాయి పంచాయితీలో బోర్లు

**ముంచంగిపుట్టు, నవంబర్ 9 ప్రభాతవార్త**



మంచంగిపుట్టు మండలం ఏనుగురాయి గ్రామపంచాయితీలో గల (జంగం సరియ), (గాదెల బురుగు) గ్రామం నందు జలజీవన్ మిస్సాన్, జెజెఎం గ్రాంట్ ద్వారా ఒక్కొక్క గ్రామంలో రూ.10 లక్షలు (జలజీవన్ మిషన్) ద్వారా బోర్లు వేయించటం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సిరగం, నరసింగరావు, సుజన కోట సిగ్మెంట్ (ఎంపీటీసీ) మజ్జి, సుబ్బలక్ష్మి ఆర్డబ్ల్యుఎస్ (జేఈ) సాయి కృష్ణ (ఫీల్డ్ అసిస్టెంట్) గణపతి, వార్డు మెంబర్స్ హరి, జమున, వైఎస్ఆర్సిపి నాయకులు బలరం, దామోదరం, కృష్ణారావు, ధనుర్జై, రామారావు, చిరంజీవి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మల్టీపర్పస్ స్పెషలిటీ స్టోర్‌ను నిర్మించుటకు స్థలం పరిశీలన

**ముంచంగిపుట్టు, నవంబర్ 9 ప్రభాతవార్త**



సంగడ గ్రామం సరిహద్దులో గల ప్రాంతంలో పట్టాదారుల స్థలాలు పరిశీలించగా సర్వే ప్రకారం గవర్నమెంట్ స్థలాలు కావడంతో 50 సెంట్లకు సరిపోయేటట్టు ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం అందించే రైతు భరోసా కేంద్రానికి సంబంధించిన మల్టీపర్పస్ స్పెషలిటీ స్టోర్‌ను నిర్మించుటకు గ్రామ ప్రజల అంగీకారంతో బుధవారం సంగడ గ్రామంలో స్థలం కేటాయించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంకు హాజరైన వైఎస్ఎంపీపీ భర్త దేవా ఉప సర్పంచ్ సీతారాం గ్రామ పెద్దలు ప్రధాని నాందో వైసీపీ కార్యకర్త నాగేష్, రామో వాలంటేర్స్ గురుమూర్తి సర్వేయర్ ఆర్టికల్చర్ అసిస్టెంట్ తదితరులు హాజరయ్యారు.

## పాడి పశువులకు లెగ్ ఫిస్కిన్ వ్యాధి నిరోధక టీకాలు

**యలమంచిలి, నవంబర్ 9 ప్రభాతవార్త**



పాడిపశువులకు ఈమధ్య కాలంలో ఎక్కువగా సోకుతున్న విదేశీ వ్యాధి లెగ్ ఫిస్కిన్ రాకుండా నివారించేందుకు ముందు చూపుగా ప్రభుత్వం విశాఖ డైరీ సమన్వయంతో నివారణ టీకాలు వేస్తున్నట్లు యలమంచిలి ప్రభుత్వ ఆసుపత్రి టెక్నీషియన్ వరహాల బాబు తెలిపారు. యలమంచిలి మున్సిపాలిటీ కొత్తపాలెం గ్రామంలో పొలాల్లో ఉన్న పాడి పశువులకు బుధవారం ఈ వ్యాధి నిరోధక టీకాలను విశాఖ డైరీ వైస్ చైర్మన్, కొత్తపాలెం పాల సొసైటీ అధ్యక్షులు ఆడారి ఆనంద్ కుమార్ ఆదేశాల మేరకు సొసైటీ కార్యదర్శి దాడి లక్ష్మణరావు ప్రభుత్వ సిబ్బందితో కలసి ప్రతి పశువులకి టీకాలు వేసే కార్యక్ర మం చేపట్టారు. ఈ సందర్భంగా రైతులు తమ పశువులకు నేరుగా వచ్చి సేవలు అందించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ల్యాబ్ టెక్నీషియన్ సంధ్య కూడా పాల్గొన్నారు.

## బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులపై దాడి చేసిన వ్యక్తిపై ఎస్సి, ఎస్టి అట్రాసిటీ కేసు నమోదు చెయ్యాలి

**జిల్లా ఎస్.పి కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ -దాడి చేసిన వ్యక్తిని తక్షణమే అరెస్ట్ చెయ్యాలని డిమాండ్ -పాడేరులో బిజెపి ర్యాలీ -జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్‌పికి బీజేపీ శ్రేణుల ఫిర్యాదు**

**పాడేరు, నవంబర్ 9, ప్రభాతవార్త**



బీజేపీ అరకు పార్లమెంట్ జిల్లా ఉపాధ్యక్షులు శరభ వేమనబాబుపై దాడి చేసిన బోగస్ ఎస్టి రాంప్రసాద్‌పై ఎస్టి ఎస్సి అట్రాసిటీ కేసు నమోదు చెయ్యాలని బీజేపీ ఆధ్వర్యంలో బుధవారం పాడేరు ఎస్పి కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు బీజేపీ శ్రేణులు ర్యాలీ నిర్వహించి కలెక్టర్ వినతిపత్రం అందజేశారు. అనంతరం బీజేపీ జిల్లా అధ్యక్షులు పాంగి రాజారావు మాట్లాడుతూ ఒక ఆస్తి తగదాకు పెద్ద మనిషి గా వెళ్లిన బీజేపీ నేత వేమనబాబుపై బోగస్ ఎస్టి ఐనా రామ్ ప్రసాద్ దాడి చెయ్యడం హేయమైన చర్య అన్నారు. ఈ దాడిలో బీజేపీ నేత తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చేరారని, ఈ దాడి చేసిన వ్యక్తిని అరెస్ట్ చెయ్యడంలో పాడేరు సి.ఐ, ఎస్ఐలు ఆలసత్యం వహించడంతో జిల్లా ఎస్పికి ఫిర్యాదు చెయ్యటంతో ఎట్టకేలకు నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కి తరలించారని పేర్కొన్నారు. నిందితుడు రామ్‌ప్రసాద్ బోగస్ సర్టిఫికెట్‌లతో ఎస్టిగా చెలామణి అవుతూ పాడేరులో భూదందా నిర్వహిస్తున్నారని ఆరోపించారు. కావున బోగస్ ఎస్టి రామ్ ప్రసాద్ బోగస్ సర్టిఫికెట్లను సంబంధిత అధికారులు వెంటనే రద్దు చేసి, పోలీస్‌శాఖ అతనిపై ఎస్సి, ఎస్టి అట్రాసిటీ కేసు నమోదు చెయ్యాలని డిమాండ్ చేశారు. లేనిచో భవిష్యత్తులో భారీ ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి ఎం.శాంతకుమారి, గిరిజన మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూడ కృష్ణారావు, బీజేపీ పాడేరు మండల అధ్యక్షులు పాంగి రవిచంద్ర, బీజేపీ నాయకులు సల్ల రామకృష్ణ, రాఘవేంద్రరావు, కురుస రాజారావు, పెనుమాక రవికుమార్, బీజేవైఎం నాయకులు ఎం.గోపాల పాత్రుడు, పాంగి మత్స్య కొండ బాబు, వైఎస్ బోస్, మహిళా నేత సత్యవతి, పార్వతమ్మ, రాజేశ్వరి, అర్జున్ రెడ్డి, అరిమెల రాజు, వంతల రామచంద్ర, శెట్టి రాజు, వంతల లక్ష్మణ్, శ్రీను, జయరాం, 11 మండలాల బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్టీల్ ప్లాంట్ కార్మికుల అరెస్టులకు సిపిఐ తీవ్రంగా ఖండిస్తుంది

**పాడేరు, నవంబర్9, ప్రభాతవార్త**



విశాఖ స్టీల్‌ప్లాంటును ప్రైవేటుకు అప్పగించకూడదని ఉక్కు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో నేడు తలపెట్టిన బైక్‌ర్యాలీని అడ్డుకొని 200 మందిని అరెస్టు చేయడాన్ని సిపిఐ(ఎం) జిల్లా కమిటీ కార్యదర్శి పి.అప్ప లనర్స తీవ్రంగా ఖండించారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ విశాఖ స్టీలు ప్రైవేటీకరణను బిజెపి మినహా అన్ని పార్టీలు వ్యతిరేకిస్తున్నాయన్నారు. రాష్ట్ర అసెంబ్లీ తీర్మానం చేసిందని అయినా కార్మికులను నిర్బంధించడం వైసిపి రెండు నాల్కల ధోరణికి నిదర్శనమని ఆంధ్రప్రదేశ్‌కు తలమానికమైన విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని అమ్మ కూడదని 635 రోజుల నుండి కార్మికులు ఉద్యమాన్ని కొనసాగిస్తూనే ఉన్నారని అందులో భాగం గానే బుధవారం విశాఖలోని కూర్మన్నపాలెం నుండి జివిఎంసి గాంధీ విగ్రహం వరకు ప్రశాం తంగా బైక్ ర్యాలీ చేస్తుండగా పోలీసులు అడ్డుకుని 200 మందిని అరెస్టు చేయడం అన్యాయ మన్నారు. నిన్నటి వరకు ర్యాలీకి అనుమతినిచ్చి నేడు క్యాన్సిల్ చేయడం అప్రజాస్వామికమని రాష్ట్ర ప్రభుత్వం ప్రధాని విశాఖ పర్యటన సందర్భంగా కార్మికుల పక్షాన విశాఖ ఉక్కుపై ప్రకటన చేయించేందుకు కేంద్రంపై ఒత్తిడి తీసుకు రావాల్సింది పోయి కేంద్రానికి వత్తాసు పలకడం గర్హనీయమన్నారు. రాష్ట్ర ప్రయోజనాలను విస్మరించి నిర్బంధానికి పూనుకోవడం సరైందికాదని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తన బాధ్యతను గుర్తెరిగి విశాఖ స్టీల్‌ప్లాంటును రక్షించేందుకు కార్మి కులకు అండగా నిలవాలని, ప్రైవేటీకరణ నిర్ణయం వెనక్కు తీసుకునేలా ఈ పర్యటన సందర్భం గా ప్రధానిపై ఒత్తిడి తేవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

## ప్రధానమంత్రిని తప్పదోవ పట్టిస్తున్న ముఖ్యమంత్రిపై రాష్ట్రపతికి ఫిర్యాదు చేస్తా

**సెక్షన్ 30 ప్రధానమంత్రికి మాత్రం వర్తించదా : తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్**

**భీమునిపట్నం, నవంబర్ 9, ప్రభాతవార్త**



12న విశాఖలో ప్రధాన మంత్రి పర్యటనలో జరిగబోయేది ప్రధానమంత్రి ప్రజాసభ లేక జగన్ భజన సభ అని తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం తగరపువలసలో స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ పి.ఎం సభకు ఎవరూ రాకుండా సెక్షన్ 30 అమలు చేయడం ధర్మమా అని అన్నారు. ఈవిధంగా చేయడం రాజ్యాంగ విరుద్ధమనీ, అసలు ఆంధ్రప్రదేశ్ భారతదేశంలో ఉందా లేక ఎక్కడైనా ఉందా అనీ ప్రశ్నించారు. ప్రధానమంత్రి సభకు సెక్షన్ 30 అమలు చేయడం వలన జగన్మోహన్ రెడ్డి భయపడుతున్నారనీ అనుకోవాల్సి ఉందనీ తెలిపారు. సెక్షన్ 30 ప్రధానమంత్రికి మాత్రం వర్తించదా అనీ రామ్ అన్నారు. ప్రధానమంత్రిని తప్పదోవ పట్టిస్తున్న ముఖ్యమంత్రిపై రాష్ట్రపతికి ఫిర్యాదు చేస్తానని ఈ రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సైకో పరిపాలన చేస్తున్నారని, అమరావతి రాజధాని అంటూ ఎన్నికల ముందు ప్రజలకు వాగ్దానం చేసి అధికారంలోకి వచ్చాక మూడు రాజధానులు అంటున్నారని చెప్పారు. అమరావతి ని ఏకైక రాజధానిగా ప్రకటించాలని, ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హెూదా ఇవ్వాలని డిమాండ్ చేశారు. అమరావతి సృష్టికర్త చంద్రబాబును తిరిగి ఎన్నికల్లో గెలిపించుకుంటేనే అమరావతికి, రాష్ట్రానికి మంచి రోజులు వస్తాయని రామ్ అన్నారు. ప్రధాని నయమంచకుడైన జగన్ నుంచి రాష్ట్రాన్ని కాపాడాలనీ రామ్ కోరారు. విశాఖలో వైకాపా నాయకులు రుషికొండతో పాటు విలువైన భూము లను దోచుకుంటున్నారనీ అలాగే ఋషికొండను సందర్శించాలని ప్రధానికి విజ్ఞప్తి చేశారు. జగన్ మరోసారి గెలిస్తే రాష్ట్ర ప్రజలందరూ పక్క రాష్ట్రాలకు వెళ్లాల్సిన పరిస్థితి వస్తుందని హెచ్చ రించారు. రాష్ట్ర సంపాదన అంతా దోచుకొని రాష్ట్రంను దివాలా తీస్తున్నారని దీనిపైన స్పెషల్ కమిటీ వేయాలని అన్నారు.

## లోడగలవాని పాలెంలో ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమం

**ఆనందపురం, నవంబర్10, ప్రభాతవార్త**



లోడగలవానిపాలెం సచివాలయంలో బుధవారం ఫ్యామిలీ ఫిజిషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారి డాక్టర్ కోరాడ శైలజ పాల్గొని వైద్య సేవలు అందించారు. గ్రామంలోని దీర్ఘకాలికంగా బాధపడుతున్న రోగులను గుర్తించి వారికి ఇంటి వద్దనే వైద్యం అందించారు. ఈ సందర్భంగా వైద్యాధికారిణి కోరాడ శైలజ మాట్లాడుతూ ప్రతినెల రెండవ బుధవారం లోడగలవానిపాలెం గ్రామంలో ఫ్యామిలీ ఫిజిషియన్ కార్యక్రమం చేపడుతున్నామన్నారు. వైఎస్సార్ ఆరోగ్యశ్రీ కార్యక్రమం ద్వారా ఆపరేషన్ చేసుకున్న రోగులను, దీర్ఘకాల వ్యాధులతో బాధ పడుతున్న వారిని సందర్శించి వారికి మెరుగైన వైద్యం అందించడానికి చర్యలు చేపడుతున్నామన్నారు. మధ్యాహ్నం పాఠ శాల, అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి పిల్లలకు వైద్య పరీక్షలు చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని లోడగల రాజేశ్వరి, రమణ, ప్రారంభించారు. స్థానిక సర్పంచ్ లోడగల రాజేశ్వరి మాజీ సర్పంచ్ రమణ, వైఎస్ఆర్సిపి నాయ కులు పాండ్రంకి అప్పారావు, ఆరోగ్య కేంద్రం హెల్త్ సూపర్‌వైజర్ ఐ.గోవిందరావు సెక్రెటరీ అనురాధమ్మ, సిహెచ్ఓ అరుణ ఏఎన్ఎం దేవి, ఆశ వర్కర్లు పాపయమ్మ పాల్గొన్నారు.

## యోగాలో సర్టిఫికెట్ కోర్స్ శిక్షణ ప్రారంభం

**భీమునిపట్నం, నవంబర్ 9, ప్రభాతవార్త**



స్థానిక ఎస్.వి.ఎల్.ఎన్.ఎస్.ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థిని విద్యార్థులకు రెండు వారాల యోగాపై సర్టిఫికెట్ కోర్స్ ప్రారంభించారు. ఈ శిక్షణ తరగతులు స్థానిక యోగా చైతన్య సంస్థ సహకారంతో నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.ఆర్.మంజుల తెలిపారు. ఈ శిక్షణా తరగతులు ప్రతిరోజు సాయంత్రం మూడు గంటల నుంచి నాలుగు గంటల వరకు క్రమం తప్పకుండా జరుగుతాయని కార్యక్రమానికి విచ్చేసిన రిసోర్స్ పర్సన్స్ జి.అప్పల నాయుడు, అశోక్ తెలిపారు. విద్యార్థినీ విద్యార్థులు ఈ యోగా శిక్షణ సర్టిఫికెట్ కోర్స్‌ని ఉపయోగించుకోవడం ద్వారా భవిష్యత్తులో వారిని జీవితంలో ఈ యోగాపై అవగాహన పెంచుకోవడంతో పాటు దీన్ని కెరియర్ డెవలప్మెంట్‌కి ఉపయోగపడే విధంగా తీర్చిదిద్దుకోవచ్చని తెలిపారు. కోర్స్ కోఆర్డినేటర్ డి మాధురి కళాశాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రధాని సభను విజయవంతం చేయండి

**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ**

**చోడవరం నవంబర్ 9 ప్రభాతవార్త**



ఈనెల 12న ఉదయం 10:30 గంటలకు విశాఖపట్నం ఆంధ్ర యూనివర్సిటీ మైదానంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తదితరులతో నిర్వహించే బహిరంగ సభను విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ విప్పు స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ విజ్ఞప్తి చేశారు. బుధవారం రావికమతం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ ప్రధాని సభకు బయలుదేరినందుకు రావికమతం నుంచి 38 బస్సులను కేటాయించిన నేపథ్యంలో ఆయా బస్సులకు సంబంధించిన ఆర్గనైజర్స్‌తో జనసమీకరణ గురించి ముందస్తు సమావేశం నిర్వహించారు. ప్రతి గ్రామం నుంచి ఆరోజు ఉదయం 6 గంటలకు కచ్చితంగా బయలుదేరాలని వారికి ఉదయం అల్పాహారం మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేయబడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చోడవరం పరిశీలకులు మాజీ ఎమ్మెల్సీ డివి సూర్యనారాయణ రాజు ఎంపీపీ పైలరాజుతో పాటు మండల వైఎస్ఆర్సిపి ముఖ్య నాయకులు అందరూ పాల్గొన్నారు.

## వారపు సంతలో అవగాహన కార్యక్రమాలు

**అనంతగిరి, నవంబర్ 9 ప్రభాతవార్త**



కాశీపట్నం వారపు సంతలో అరకులోయ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జీడీ బాబు అనంతగిరి పోలీసు సిబ్బందితో కలసి ర్యాలీ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆన్‌లైన్ రుణాలు, గంజాయి సాగు నాటు సారా తయారీ, రోడ్డు ప్రమాదాలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. పంచాయితీలోని యువత మహిళలతో మాట్లాడారు. ఆన్‌లైన్ రుణాలు చేసి ప్రాణాలు మీదకు తెచ్చుకోవద్దని తెలిపారు. అలాగే నాటుసారా తయారీ గంజాయి సాగు చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలు చేపడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అనంతగిరి ఏఎస్ఐ రాజాం నాయుడు ఏపీఎస్పీ సిబ్బంది మహిళ పోలీస్ ఉమ, స్థానిక డ్వాక్రా మహిళలు దేవి, స్వాతి చిలకలగెడ్డ సర్పంచ్ మజ్జి అప్పారావు స్థానిక యువకులు తదితరులు పాల్గొన్నారు.

## జలపాతాల వద్ద హెచ్చరిక బోర్డులు



**అనంతగిరి, నవంబర్ 9 ప్రభాతవార్త**

జలపాతాల వద్ద సరదాగా గడిపేందుకు వచ్చే పర్యటకులు అప్రమత్తంగా ఉండాలని అనంతగిరి ఎస్సై కరక రాము సూచించారు. మండలంలో కాశీపట్నం గోస్తిని నది పరివాహక ప్రాంతంలో పర్యటకులు స్నానాలు చేస్తున్న ప్రదేశాలలో బుధవారం హెచ్చరిక బోర్డులను కో ఆప్షన్ సభ్యుడు మదీనాతో కలిసి ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విహారం కోసం వచ్చే పర్యటకులు విషాదంతో తిరిగి ఇళ్లకు వెళ్లకుండా ఉండాలంటే జలపాతాల వద్ద నదుల వద్ద కాస్త అప్రమత్తంగా వ్యవహరించాలని అన్నారు ముఖ్యంగా స్థానికులు సూచించే హెచ్చరికలు పాటించాలని ప్రమాదకర ప్రదేశాల వద్ద జలకాలాడటం వంటివి చేయరాదని అతిగా ప్రవర్తించి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని పర్యటకులకు ఎస్ఐ రాము సూచించారు. అలాగే గోస్తని వద్ద రోజుకు ఒక వాలంటీర్‌ను అందుబాటులో ఉంచుతున్నామని వారాంతపు రోజుల్లో ఒక హెూంగార్డును సైతం ప్రమాదాలు జరగకుండా చూసేందుకు అందుబాటులో ఉంచుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళ పోలీస్ ఉమ వాలంటరీ రాంబాబు స్థానిక యువత కంట పైడిరాజు పిట్ట శంకర్ బొప్పది అప్పలరాజు రవి రామారావు పాల్గొన్నారు.

## బొడ్డుమామిడిలో అగ్ని ప్రమాదం

**జి.మాడుగుల, నవంబర్ 9 ప్రభాతవార్త**



జి మాడుగుల మండలం గడుతూరు పంచాయితీ మారుమూల గ్రామమైన బొడ్డుమామిడి గ్రామంలో మంగళవారం అగ్ని ప్రమాదం జరిగినది. ఈ అగ్ని ప్రమాదంలో పాంగి గాసి, మల్లు, వంతల, సోమేశ్వరరావు, బాలరాజులకు చెందిన నాలుగు ఇళ్ళు పూర్తిగా కాలిపోయాయి. ఇందులోఎవరికి ప్రాణ నష్టం జరగలేదు. కానీ ఆస్తులు బట్టలు, బియ్యం, ఆధార్ కార్డులు, పట్టాలు, తదితరులు పూర్తిగా కాలిపోయాయి. దీంతో అక్కడ రోడ్డు సౌకర్యం లేకపోయినా కూడా స్థానిక ఎంపీపీ కొర్ర పద్మగారు, ఎంపిడివో, లోహిత్ జయసాగర్, ఎంఆర్ఓ అప్పలస్వామి, టీడీపీ నాయకులు బాధితకుటుంబాలను పరమర్శించి పై అధికారులకు తెలిపి నష్టపరిహారం అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. బాధితులకు కొన్ని నిత్యావసర సరుకులను అందించారు. ఈ కార్యక్రమంలో గడుతూరు పంచాయితీ సర్పంచ్, కె.సింహాచలం, టిడిపి నాయకులు, కె.కళ్యాణం. పి.బీమ్ బాబు, ఎం.లక్ష్మణ్ రావు, కె.కొండబాబు, కె.నితిన్, రాము, గణేష్, పంచాయితీ సెక్రటరీ, నాయుడు, వెల్ఫేర్ అసిస్టెంట్, వాలంటర్‌లు పాల్గొన్నారు.

## మోదీ సభను విజయవంతం చేయాలి

**భీమునిపట్నం, నవంబర్ 9 ప్రభాతవార్త**



జీవీఎంసీ 2వ వార్డు ఆదర్శ నగర్ సచివాలయం-1లో మాజీ మంత్రి విశాఖ జిల్లా అధ్యక్షులు భీమిలి శాసన సభ్యులు ముత్తం శెట్టి శ్రీనివాస రావు ఆదేశాల మేరకు నవంబర్ 12 శనివారం ఏయూ గ్రౌండ్స్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఆంధ్ర రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇరువురి సమక్షంలో భారీ బహిరంగ సభ జరుగునని తెలిపారు. ఈ సభకు భారీ జన సమీకరణ కొరకు వార్డు ఇన్‌చార్జ్ శిల్లా కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో సచివాలయ సిబ్బంది, ఆర్పీలతోను వాలెంటీర్స్‌తోను సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు చిల్ల భాస్కర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి చిప్పాడ వెంకటేష్ సరగడ నాగిరెడ్డి తెడ్లపు అప్పలరాజు కంచుబోయిన వెంకట్రావు చిల్ల సూర్యనారాయణ పీతల వెంకట అప్పారావు జే.ఎల్లాజీ శ్రీరాములు చెట్ల శ్రీను బొట్టా రమణ పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన గిరిజన కుటుంబాలను ఆదుకోవాలి



**జి.మాడుగుల, నవంబర్ 9 ప్రభాతవార్త**

అల్లూరి జిల్లా జి.మాడుగుల మండలంలోని గడుతూరు పంచాయితీ బొడ్డు మామిడి గ్రామంలో మంగళవారం మధ్యాహ్నం అగ్ని ప్రమాదం వల్ల పాంగి గాసి, పాంగి మొల్లు, వంతాల సోమేశ్వరరావు, పాంగి సుధాకర్‌ల నాలుగు నిరుపేద గిరిజన కుంటుంబాల గడ్డి ఇల్లులు పూర్తిగా కాలిపోయి తీవ్ర నష్టం వాటిల్లిన ఘటన నేపథ్యంలో గిరిజన సంఘం మండల కార్యదర్శి జగ్గందొర దీనబంధు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు సర్వస్వం కోల్పోయిన గిరిజన కుటుంబాలకు తక్షణ సహాయం కింద ఒకొక్క కుటుంబానికి రూ.5లక్షల నష్టపరిహారం చెల్లించాలని, నిత్యావసర వస్తువులు బియ్యం పప్పు నూనె వంటివి పంపిణీ చేసి ఆదుకోవాలని కోరారు. ప్రభుత్వమే పక్కా ఇళ్ళు నిర్మించి ఇవ్వాలన్నారు. దేశానికి స్వాతంత్ర్యం సాధించి 75 ఏళ్ళు గడిచినా నేటికీ గడ్డి పాకల్లోనే నివశించే దుస్థితి ఉందంటే బొడ్డు మామిడి గిరిజనుల పట్ల పాలకుల నిర్లక్ష్యమే కారణం అన్నారు. ఆసుపత్రికి తీసుకు వెళ్ళేందుకు రహదారి సౌకర్యం లేక పోవటంతో గడిచిన ఆగస్టు నెలలో అదే గ్రామానికి చెందిన గిరిజన మహిళ పురిటి నొప్పులతో బాధపడుతూ మృతి చెందిన విషయం తెలిసిందే. కావున ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులు దృష్టి సారించి గడుతూరు పంచాయితీ మారుమూల బొడ్డుమామిడి నిట్టమామిడి బొందులపనుకు నెయ్యాల బంధ వసమామిడి సీతబంధ జర్రాయి గ్రామానికి రహదారి నిర్మించి రవాణా సౌకర్యం ఏర్పాటు చేసి మౌళిక సదుపాయాల కల్పించాలని డిమాండ్ చేశారు.

## మోడీ పర్యటన సభను విజయవంతం చేయాలి

**భీమునిపట్నం, నవంబర్ 9 ప్రభాతవార్త**



ఈ నెల 12న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని చేపడుతున్న విశాఖ జిల్లాలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పర్యటన సభ సందర్భంగా విశాఖ జిల్లా వైసిపి పార్టీ అధ్యక్షులు భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తం శెట్టి శ్రీనివాసరావు పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మండలం తరుపున విధి విధానాల నిర్వాహణతో పాటు కార్యక్రమం విజయవంతం అవడానికి కావలసిన తగు సూచనలు సలహాలను అందించారు. ఈ సమావేశంలో భీమిలి నియోజకవర్గం బిసి సెల్ అధ్యక్షులు భీమిలి మండలం వైస్ ఎంపిపి బోని బంగారు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## కర్రివిజయ్ హఠాత్ మరణం



**గ్రామంలో విషాదఛాయలు... పలువురు నాయకుల సంతాపం**

**ఆనందపురం, నవంబర్ 10, ప్రభాతవార్త**

గిడిజాల పంచాయితీ దిబ్బడిపాలెం గ్రామానికి చెందిన యువకుడు సాఫ్ట్‌వేర్ ఉద్యోగి కర్రీ విజయ్(26) హఠాత్ మరణంతో గ్రామంలో విషాదఛాయలు అమలుకున్నాయి. గ్రామానికి చెందిన కర్రి వెంకట్రావు, సూరమ్మ దంపతులకు ఇద్దరు పిల్లలు విజయ్ (26), గాయత్రి. విజయ్ బీటెక్ చదివి విశాఖపట్నం, ఎన్ఏడి దగ్గర సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నాడు. ఈనెల 7న సోమ వారం ఉదయం విరోచనాలతో అలసటగా ఉందని కుటుంబ సభ్యులకు చెప్పడంతో చికిత్స నిమిత్తం విశాఖపట్నంలో గల ఆయుష్మాన్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. చికిత్స పొందుతూ మంగళ వారం రాత్రి 8 గం.కు మృతి చెందాడు. చిన్న వయసులోని కుమారుడు మృతి చెందడంతో తండ్రి వెంకట రావు కుటుంబ సభ్యులు గ్రామస్తులు కన్నీరు మున్నీరుగా విలపించారు. ఈ మేరకు భీమిలి నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జ్ కోరాడ రాజబాబు, వైస్ ఎంపీపీ పాండ్రంకి శ్రీను, వైఎస్ఆర్ సీపీ సీనియర్ నాయకులు కోరాడ ముసలి నాయుడు, కనమాం సర్పంచ్ ఆబోతు అప్పల రాము పలువురు నాయకులు సర్పంచులు విజయ భౌతిక కాయానికి పూలమాలవేసి కుటుంబ సభ్యులను ఓదార్చారు.

## దీపోత్సవం ఏర్పాట్లపై సమీక్ష సమావేశం

**పద్మనాభం, నవంబర్ 9, ప్రభాతవార్త**



విశాఖపట్నం జిల్లా పద్మనాభ మండలం, పద్మనాభం గ్రామంలో వెలిసియున్న శ్రీ అనంత పద్మనాభ స్వామి దీపోత్సవ కార్యక్రమం ఈనెల 23న జరుగుతుందని గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం దీపారాధనను అత్యంత వైభవంగా జరగాలని పద్మనాభం దేవస్థానం ఈ.వో. కీర్తి శ్రీనివాసరావు సమావేశంలో చెప్పారు. ఈ సమీక్ష సమావేశ కార్యక్రమంలో పద్మనాభం ఎంపీపీ కే.రాంబాబు మాట్లాడుతూ సుదూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని ట్రాఫిక్కుకు ఇబ్బంది లేకుండా చూడాలని స్వచ్ఛందంగా అందరూ పాల్గొనాలని పద్మనాభ మం డలంలో ఉన్న ప్రభుత్వ శాఖ అధికారులను కోరారు. ఈ సమావేశానికి పద్మనాభ మండలంలో ఉన్న అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు. అదే విధంగా భక్తులకు వైద్య సేవలను నిమిత్తం వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని పద్మనాభ మండల వైసీపీ అధ్యక్షుడు కోరాడ లక్ష్మణ కోరారు. ఈసమావేశంలో స్థానిక ఎంపీటీసీ కే లక్ష్మి, సర్పంచ్ టీ పాప ఉత్సవ కమిటీ సభ్యులు కే నగేష్ కుమార్, కె ఎర్నాయుడు, ఆలయ సిబ్బంది స్వచ్ఛంద సేవకులు పాల్గొన్నారు.

## దారెలలో కార్తీకమాసం ప్రత్యేక పూజలు



**ముంచంగిపుట్టు, నవంబర్9 ప్రభాతవార్త**

మండలంలో గల దారెల పంచాయితీ కేంద్రంలో గిరిజనులంతా కార్తీక మాసం సందర్భంగా గ్రామ చావిడి వద్ద ప్రత్యేక పూజలను బుధవారం నిర్వహించారు. గిరిజన సంస్కృతి సాంప్రదాయాల ప్రకారం పంట పొలాల గ్రామ పూజారులు చెట్టి లోహితాను, చెట్టి నీలకంఠం, పాంగి మత్స్యరాజులు వ్రతాన్ని నిర్వహించారు. అనంతరం ప్రత్యేక వంటకాలు చేసి 400 మందికి పైగా గిరిజనులంతా కలిసి వనభోజనాలు చేశారు. ప్రతీ ఏడాది గ్రామస్తులంతా కార్తీక మాసంలో ఇలా కలిసి కట్టుగా పండుగను చేసుకోవడం ఆనవాయితీగా వస్తుందని దారెల గ్రామ గిరిజనులు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ పాంగి మల్లికార్జున్, భక్తులు, ఆనందరావు, గోపాలం, దామోదరం, మన్మధరావు, రామకృష్ణ, జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

## పేరుకే సంక్షేమం.. తల్లి బిడ్డలకు అందని పౌష్టికాహారం

**దయనీయ పరిస్థితిలో చిన్నఅగ్రహారం తల్లి పిల్లలు -కలెక్టర్ సుమీత్ కుమార్ ఆదేశాలను బేఖాతరు చేస్తున్న క్రింది స్థాయి సిబ్బంది**



**గూడెంకొత్తవీధి నవంబర్ 9ప్రభాతవార్త**

గూడెంకొత్త వీధి మండలం చిన్న అగ్రహారం గ్రామంలో తల్లి బిడ్డలకు పౌష్టికాహారం అందక దిక్కుతోచని స్థితిలో అనారోగ్యాలకు పాలవుతున్నారు. వివరాల్లోకి వెళితే బాలింతలు, పిల్లల, గర్భిణుల సంక్షేమం కోసం అనేక పథకాలు ప్రవేశపెడుతున్నామని ప్రభుత్వాలు సందేశాలిస్తున్నారు కానీ గూడెంకొత్తవీధి మండల కేంద్రానికి సుమారు 15 కిలోమీటర్ల దూరంలో ఉన్నటువంటి ఒకప్పటి మావోల కంచుకోటలుగా పేరుగాంచిన చిన్న అగ్రహారం గ్రామాలలో కనీస పౌష్టికాహారం తల్లులకు, గర్భిణులకు, పిల్లలకు అందకపోవడం విచారకరమైన సంఘటన. ఆ గ్రామాలలో సుమారు తల్లి బిడ్డలు బాలింతలు కలిపి 40 మంది దాకా ఉంటారు. కానీ ఇప్పటివరకు శిశు సంక్షేమ శాఖ అధికారులు ఆ గ్రామాన్ని సందర్శించిన దాఖలాలు లేవు. ఉన్నతాధికారులు తల్లి బిడ్డలకు సంక్షేమం అందాలనే ఆలోచనతో అనేక ఆదేశాలు జారీ చేస్తున్నప్పటికీ స్థానిక సిబ్బంది మాత్రం ఆదేశాలను బేఖాతరు చేస్తూ మారుమూల గ్రామాలలో కనీస పౌష్టికాహారం అందించకుండా నిర్లక్ష్యం చేయడం శోచనీయమైన అంశం. పౌష్టికాహారం అందక గ్రామంలో పిల్లలు తల్లి బిడ్డల ఆరోగ్య పరిస్థితి దయనీయంగా మారింది. ప్రభుత్వం అందిస్తున్నటువంటి పౌష్టికాహారం చిన్న అగ్రహారం గ్రామంలో అందించకపోవడంపై అధికారులు వివరణ ఇవ్వాలని ఆ గ్రామస్తులు కోరుతున్నారు. ఇంత జరుగుతున్న మండల స్థాయి అధికారులకు కనీసం గ్రామాలపై అవగాహన లేకపోవడంపై పలువురు మండిపడుతున్నారు. ఈ విషయమై సంబంధిత శిశు సంక్షేమశాఖ అధికారులకు వివరణ కోరగా ఆ గ్రామాన్ని సందర్శించి వాస్తవాలను పరిగణంలోకి తీసుకొని సూపర్‌వైజర్లకు ఆదేశాలు జారీ చేస్తామని సిడిపిఓ లక్ష్మీదేవి అన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారుల చొరవతో బాధితులకు న్యాయం చేయాలని సమస్య పరిష్కారానికి చొరవ చూపాలని ఉన్నతాధికారులకు గ్రామస్తులు విన్నవించుకుంటున్నారు. అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న చిన్న అగ్రహారం గ్రామానికి మోక్షమెప్పుడోనని భావోద్వేగానికి గురవుతున్నారు. ఉన్నతాధికారులు ఆ గ్రామాన్ని సందర్శించి సమస్యల పరిష్కారానికి నాంది పలకాలని పలువురు కోరుతున్నారు. ప్రభుత్వాలే మారుతున్నాయి తప్ప మా రాతలు మారడం లేదని ఈనాటికి ఎటువంటి అభివృద్ధికి నోచుకోలేదని ఆవేదన వెల్లబుచ్చుకుంటున్నారు.

శ్రీకాకుళం విజయనగరం పార్వతీపురం మన్యం
25 Glorious years
వార్త
గురువారం, 10 నవంబర్ 2022

## చట్టాలపై ప్రజలకు అవగాహన అవసరం



**కోటబొమ్మాళి, నవంబర్ 9 ప్రభాతవార్త :** చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించడం లోక్‌అదాలత్‌లు నిర్వహించి రాజీ మార్గం ద్వారా కేసులను పరిష్కరించుట తదితర అంశాలు నవంబర్ 9, 1995న అమలులోకి వచ్చి లీగల్ సర్వీసెస్ ఆథారిటీస్ యాక్ట్ 1987 ప్రారంభానికి గుర్తుగా నవంబర్ 9న జాతీయ న్యాయ దినోత్సవం జరుపుకుంటున్నామని స్థానిక న్యాయవాదుల సంఘం అధ్యక్షులు దుంపల నర్సింహమూర్తి అన్నారు. జాతీయ న్యాయ సేవాదినోత్సవం పురస్కరించుకుని ఇన్‌చార్జ్ జూనియర్ సివిల్ జడ్జి సి.హరిప్రియా ఆదేశాలపై కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో ప్రత్యేక న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బాల్య వివాహాలు నేరమని, 18 సంవత్సరాల్లోపు పిల్లలందరూ చదువుకుని అభివృద్ధి చెందాలని ఆయన కోరారు. ఈ సదస్సులో న్యాయవాదుల సంఘం కార్యదర్శి వెలమల అప్పలనాయుడు, ఎజిపి ఎస్.తిరుపతి, వాన నేతాజీ, కరుకోల కృష్ణమూర్తి, ప్యానెల్ న్యాయవాదులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నవారిలో ఉన్నారు.

## అభివృద్ధి పథంలో నెలవంక పంచాయితీ

### – అన్ని గ్రామాలకు మెరుగైన రోడ్లు – సర్పంచ్ గౌతమికుమారిరెడ్డి



**కవిటి,నవంబరు9 ప్రభాతవార్త :** అభివృద్ధి పథంలో నెలవంక పంచాయితీ దూసుకుపోతుందని చెప్పడంలో ఎటువంటి ఆశ్చర్యం లేదు.పంచాయితీ పాలకవర్గం ఏర్పడి రెండేళ్ళుకాక ముందే పంచాయితీ సర్పంచ్ ఇచ్చిన హామీలను తూచా తప్పక పాటిస్తున్నారు.ఇటీవల కాలంలో సుమారు 20లక్షల రూపాయిల అభివృద్ధి పనులు చేపట్టగా బుధవారంనాడు నెలవంక పంచాయితీ కొమ్ముపుట్టుగ గ్రామములో మరో ప్రధాన రహదారి పనులను యుద్ధప్రాతిపదికన పంచాయితీ నిధులతో నిర్మిస్తున్న వైనం పంచాయితీ ప్రజలకు ఆనంద దాయకం.ఈ సందర్బముగా పంచాయితీ సర్పంచ్ గౌతమి కుమార్‌రెడ్డిని ప్రభాతవార్త పంచాయితీ అభివృద్ధి పనులపై ప్రశ్నించగా నెలవంక పంచాయితీని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీలేకాక ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అడుగుజాడల్లో పయనించి మారుమూల ప్రాంతాలను సైతం అభివృద్ధి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిటిసి చిన్నారావు,యిరోతు ఇందువర్మ, కొమ్ముపుట్టుగ గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## కూన రవికుమార్ ఉత్తరాంధ్ర చరిత్ర హీనుడిగా మిగిలిపోతాడు

### –వైసీపీ నాయకులు చింతాడ రవికుమార్



**ఆమదాలవలస, నవంబర్ 9 ప్రభాతవార్త :** ఉత్తరాంధ్ర అభివృద్ధిని విశాఖ పరిపాలనా రాజధానిని అడ్డుకుంటున్న తెలుగుదేశం పార్టీ శ్రీకాకుళం పార్లమెంటరీ అధ్యక్షుడు కూన రవికుమార్ ఉత్తరాంధ్ర ద్రోహి అని, చరిత్ర హీనుడిగా మిగిలిపోతాడని ఆమదాలవలస నియోజకవర్గ వైసిపి నాయకులు చింతాడ రవికుమార్ అన్నారు. ఆమదాలవలసలో జనగన్న ప్రజాసేవా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో చింతాడ రవికుమార్ మాట్లాడుతూ కూన రవికుమార్ టీడీపీ పెత్తందార్ల బూట్లు నాకుతూ ఉత్తరాంధ్రకు ద్రోహం చేస్తున్నారన్నారు.ఈ నెల 7న కూన రవికుమార్ మంగళగిరి టీడీపీ కార్యాలయంలో చేసిన వ్యాఖ్యలకు స్పందిస్తూ పెత్తందార్లు విసిరిన బిస్కెట్లకు కక్కుర్తి పడి వారి అడుగులకు మడుగులెత్తుతున్నారని, ఉత్తరాంధ్ర టీడీపీ నాయకులకు ఈ ప్రాంతంపై చిత్తశుద్ధి లేదని చింతాడ రవికుమార్ అన్నారు. ఇప్పటికీ విశాఖలో గీతం యూనివర్శిటీ, ఎన్‌ఆర్ఐ మెడికల్ కాలేజీ, అనిల్ నీరుకొండ (ఏఎన్ఐటిఎస్), నోవాటెల్ హోటల్, జయభేరి ఆటోమొబైల్స్ వంటి ప్రముఖ సంస్థలు టీడీపీ తాబేదార్ల చేతుల్లోనే ఉన్నాయన్న విషయం కూన రవికుమార్‌కు కనబడలేదా? అని చింతాడ రవికుమార్ ప్రశ్నించారు. జగన్మోహన్‌రెడ్డి చిత్తశుద్ధితో రాష్ట్రంలో అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందాలన్న ఉద్దేశ్యంతో ఉత్తరాంధ్రకు వరప్రదాయిని లాంటి విశాఖ పరిపాలన రాజధానిని కేటాయిస్తే కూన రవికుమార్ లాంటి విలువలు లేని టీడీపీ నాయకులు దాన్ని అడ్డుకోవాలని చూస్తారా? అలా అడ్డుకుంటే ప్రజాక్షేత్రంలో ఉత్తరాంధ్ర ప్రజలు మీకు సరైన బుద్ధి చెబుతారని చింతా రవికుమార్ అన్నారు. ఈ విలేకర్ల సమావేశంలో కెప్టెన్ రామారావు, కొప్పల ఈశ్వరరావు, రాఘవేంద్ర, గురుగుబెల్లి భాస్కరరావు, రామ్మోహన్, బొడ్డేపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు వజ్రాయుధం లాంటిది




**వీరఘట్టం, నవంబర్ 9 ప్రభాతవార్త :** ప్రజాస్వామ్యంలో ఓటుహక్కు వజ్రాయుధం వంటిదని, ప్రతిఒక్కరూ ఓటరుగా నమోదు కావాలని ఎంపిడిఓ ఎ.ప్రభాకర రావు పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలో ఓటుహక్కు నమోదుపై అవగాహన ర్యాలీని నిర్వహించిన సందర్భంగా మాట్లాడారు. ఓటరుగా నమోదు అవ్వండి తల రాతను మార్చండి, మార్పు కావాలంటే తప్పనిసరిగా ఓటు వేయాలి తదితర నినాదాలతో ప్రజలను చైతన్యపరుస్తూ ర్యాలీని నిర్వహించారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరూ బాధ్యతాయుతమైన పౌరులుగా ఓటుహక్కు నమోదు చేసుకోవాలని కోరారు. యువకులు ఫారం6ను నింపి ఓటరుగా నమోదు చేసుకునే అవకాశం ఎన్నికల కమిషన్ కల్పించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ జి.ప్రసాదరావు, విఆర్ఓ సురేష్‌కుమార్, దుర్గారావు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అండర్ 17 కబడ్డీ రాష్ట్రస్థాయి టీంకు ఎంపికైన విద్యార్థులు



**మందస, నవంబర్ 9 ప్రభాతవార్త :** మందస మండలంలో బహాడపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రంది హేమంత్, కోట జశ్వంత్ అండర్ 17 కబడ్డీ రాష్ట్రస్థాయి టీంకి ఎంపికయ్యారని ప్రధానోపాధ్యాయులు అంబటి కృష్ణమూర్తి తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులతో పాటు ఫిజికల్ డైరెక్టర్ వనిత, పాఠశాల కమిటీ చైర్మన్ తులసీదాస్,సర్పంచ్ శాంతిప్రియ, ఎంపిపి డొక్కరి దానయ్య అభినందనలు తెలిపారు. ఎంపీపీ దానయ్య మాట్లాడుతూ విద్య మరియు క్రీడల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు అన్ని రంగాల్లో ముందంజలో ఉన్నారని ఎటువంటి వసతులు కావాలన్నా ఏర్పాటు చేస్తానని తెలిపారు. ఉపాధ్యాయుల పనితీరు చూసి హర్షం వ్యక్తం చేశారు.



## పొంచి ఉన్న ప్రమాదం

**గార, నవంబర్ 9 ప్రభాతవార్త :** మండలంలోని మత్స్యవలస పంచాయతీలో ఒకప్పుడు గోల్డ్ ఆక్వా ఫాం పేరిట రొయ్యల చెరువులలో రొయ్యల సాగు జరిగేది. దానికి సంబంధించి మొగదాలపాడు సముద్రంలో జెట్టీ నిర్మించి అక్కడ నుంచి ఉప్పునీరు నేరుగా ఈ చెరువులకు సరఫరా కోసం కొమరవానిపేట, మొగదాలపాడు రోడ్డుపై నుంచి డయోటెక్ నిర్మించారు. అయితే ప్రస్తుతం చెరువులు సాగు లేదు. సుమారు 20 సంవత్సరాల క్రితం నిర్మించిన ఇది పూర్తిగా పాడైపోయింది. దీని కింద నుంచి బస్సులు, కార్లు, ద్విచక్ర వాహనాలు, స్కూల్ పిల్లలు నడుస్తుంటారు. ఇది ఏ సమయంలో కూలుతుందో దీని వలన ప్రమాదమని వెంటనే తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

## కలకత్తా వెళ్లి చాకచక్యంగా పట్టుకున్న రేగిడి పోలీసులు



**రేగిడి, నవంబర్ 9 ప్రభాతవార్త :** రేగిడి మండలం లింగాలవలస గ్రామం వద్ద శ్రీనివాస పామాయిల్ ఇండస్ట్రీ నుంచి గత నెల 25న 22 లక్షలు విలువ చేసే క్రూడాయిల్‌ను తీసుకు వెళ్లిన లారీ ట్యాంకర్ ఓనర్ ఆశిక్ ఇక్బాల్, డ్రైవర్ ఎఫ్‌కె అహ్మద్, వీరు ఆ క్రూడాయిల్ సరుకు కలకత్తా చేర్చాలి కానీ వీళ్ల ఇద్దరి ఫోన్లు స్విచ్‌ఆఫ్ రావడంతో రాజమండ్రి నుంచి రాజా లారీ సప్లయ్ ఆఫీసు నుంచి రేగిడి మండలం లింగాలవలస ఇండస్ట్రీకి పంపించిన మీడియేటర్ ఎం.ఎ.ఫారుక్‌కు కలకత్తాకు సరుకు రాలేదని ఫోన్ రావడంతో రేగిడి మండలం పోలీసులకు గత నెల 31న ఫిర్యాదు చేశాడు. ఆ ఫిర్యాదు మేరకు ఆ లారీ డ్రైవర్, ఓనర్ ఐడి కార్డు ఆధారంగా కలకత్తా దగ్గర డ్రైవర్‌ను, లారీని అదుపులోకి తీసుకున్నారు. లారీ ఓనర్ ఆసిక్ ఇక్బాల్ పరారీలో వున్నాడు. వీరిద్దరూ లారీ ఓనర్, డ్రైవర్ సరుకును దొంగిలించి వాటిని అమ్మేసి లారీ కేబిన్ నెంబర్ ప్లేట్లు మార్చుకుని దొంగ వ్యాపారాలు చేస్తుంటారని పోలీసులు తెలిపారు.

## 16న రైతు సమావేశం విజయవంతం చేయండి



**ఇచ్ఛాపురం, నవంబర్ 9 ప్రభాతవార్త :** ఈ నెల 16న నిర్వహించనున్న నియోజకవర్గస్థాయి రైతు సమావేశంను విజయవంతం చేయాలని రైతు సంఘం కన్వీనర్ జన్నెల సూర్యవరప్రసాదరావు కోరారు. ఈ మేరకు బెల్లుపడలో రైతులతో సమావేశం నిర్వహించారు. నియోజకవర్గస్థాయిలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై జక్కర గ్రామంలో చర్చించి ప్రణాళిక రూపొందిస్తామని అన్నారు. అదే రోజు వనభోజన కార్యక్రమం ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎఎంసి చైర్మన్ ఆశి చిరంజీవులురెడ్డి, అనపాన పితాంబర్‌రెడ్డి, దుర్గాశి పాపారావురెడ్డి, లోపింటి ధర్మరాజు, సిల్లా భీమారావు, పరపటి కోటేశ్వరరెడ్డి, చాట్ల లోహిదాస్‌రెడ్డి, తిప్పన కూర్మారెడ్డి, దక్కత విశ్వనాథరెడ్డి, బుడుపు వెంకటస్వామి, శంకర్, జనార్ధన, పురుషోత్తం, గున్నయ్య, దానయ్య, గణపతిసాహు, బాసి రమేష్, యాదవరావు,రాజు ఉమాపతి, సత్యం, లక్ష్మణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆర్థిక సహాయం



**కొత్తూరు, నవంబర్ 9 ప్రభాతవార్త :** పాతపట్నం నియోజకవర్గం పరిధిలో గల కొత్తూరు మండలం పారాపురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ గర్భాక రామారావు కుమారుడు గర్భాక మోహన రావు ఇదివరకు రక్తహీనతకు గురై చాలా కాలంగా అనారోగ్యం బారిన పడి ఆసుపత్రి పాలయ్యాడు. ఇదిలా ఉండగా రక్తహీనతతో బాధ పడుతున్న రోగులకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సహాయనిధి నుంచి బాధిత కుటుంబానికి పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి బుధవారం పాతపట్నంలో గల తన క్యాంపు కార్యాలయంలో లక్ష రూపాయల చెక్కును అందజేశారు. ఈ మేరకు పారాపురం మాజీ సర్పంచ్ గర్భాక రామారావు కుటుంబ సభ్యులు స్థానిక ఎమ్మెల్యే రెడ్డి శాంతికి, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే నియోజకవర్గం పరిధిలో ఉన్న హిరమండలం మండల కేంద్ర నివాసి వడ్డి తవుడు సిఎం సహాయనిధి నుంచి రూ.85వేల రూపాయల చెక్కును అందజేసినట్లు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ వర్గాలు తెలిపాయి. కార్యక్రమంలో పారాపురం ఎంపిటిసి వనుము లక్ష్మినారాయణ, మాజీ సర్పంచ్ గర్భాక రామారావు, వైకాపా నేత పంకజ్ దాస్ పాల్గొన్నారు.

## సిరిపురం స్వర్గధామం సుందరీకరణ పనులు ప్రారంభం



**సంతకవిటి, నవంబర్ 9 ప్రభాతవార్త :** మండలంలో పెద్ద స్మశానంగా పేరు పొందిన సిరిపురం స్వర్గధామం సుందరీకరణ పనులను పూర్వ ప్రధానోపాధ్యాయులు కర్రి అప్పలనాయుడు ప్రారంభించారు. రెండు ఎకరాల డబ్బై సెంట్లు విస్తీర్ణంలో ఉన్న స్మశానం చెత్త కుప్పలతో పెద్ద డంపింగ్‌యార్డుగా తయారైంది. అలాగే స్మశానం చుట్టూ ఉన్న భూమి ఆక్రమణలకు గురవుతోందన్న విమర్శలు బాగా వినిపిస్తున్నాయి. దుర్గంధభర్తింగా మారడంతో ఇటువైపు ఎవరైనా రావాలంటే చాలు హాలెత్తిపోతున్నారు. సంతకవిటి నుంచి పొందూరుకు రాకపోకలు సాగించే వారు ఇటువైపుగా వచ్చేవారు ముక్కు మూసుకునే దౌర్భాగ్యం నెలకొంది. ఈ నేపథ్యంలో గ్రామంలో ఉన్న విద్యార్థులు, ఉద్యోగులు సంయుక్తంగా శుద్ధి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. జెసిబితో ఆరు గంటల పాటు పనులు చేయించారు. శవ దహనానికి వచ్చిన వారు నానా ఇబ్బందులు ఎదుర్కొనే వారు. దహన వాటికల దగ్గరనే మరుగుదొడ్లుగా వినియోగిస్తూ ఆఖరి అంకం ఆపవిత్రంగా తయారైన సందర్భంలో ఈ పనులు చేపట్టారు. స్మశానం చుట్టూ ప్రహారీగోడ ప్రభుత్వం నిర్మిస్తే తామంతా సుందర నందన వనంగా తీర్చిదిద్దడానికి ముందుకొస్తామని గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వం తరపున తగు సహకారం అందించడానికి ప్రయత్నిస్తామని సర్పంచ్ డోల తిరుపతిరావు తెలిపారు.

## మేలైన యాజమాన్య పద్ధతులు పాటించాలి



**మెళియాపుట్టి, నవంబర్ 9 ప్రభాతవార్త :** రామచంద్రాపురం రైతు భరోసా కేంద్రంలో డాక్టర్ వైఎస్సార్ పొలంబడి కార్యక్రమం నిర్వహించడం జరిగిందని మండల వ్యవసాయాధికారి దానకర్ణుడు తెలిపారు. పొలంబడి కార్యక్రమంలో భాగంగా పొలం యొక్క పరిసరాలు పరిశీలన చేయడం జరిగిందని తెలిపారు. ఇందులో 5 గ్రూప్‌ల రైతులు పాల్గొని పొలం పరిసరాలు విశ్లేషణ చేయడం జరిగింది. పురుగు మందులు పిచికారి, సరైన సమయంలో సరైన మోతాదులో మాత్రమే పిచికారి చేయాలని, వీలైనంత వరకు పురుగు మందుల పిచికారిని తగ్గించాలని సూచించారు. అధికంగా పురుగు మందులు పిచికారి చేయడం వల్ల మిత్రపురుగులు చనిపోతాయని తెలిపారు. ఇది పంటకు మరింత నష్టం చేకూర్చుతుందని తెలిపారు. సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటించడం వలన రైతులు అధిక దిగుబడులు సాధించవచ్చునని తెలిపారు. రైతులు పెట్టుబడి ఖర్చులు తగ్గించి అధికదిగుబడి సాధించాలంటే వ్యవసాయ అధికారులు సూచనలు, సలహాలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి దానకర్ణుడు, సర్పంచ్ వసంతకుమారి గ్రామ వ్యవసాయ సహాయకులు నరేంద్రకుమార్, రైతులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి బాలురు, బాలికల పోటీలకు ఎంపికలు



**టెక్కలి, నవంబర్ 9 ప్రభాతవార్త :** టెక్కలి డిగ్రీ కళాశాల ఆవరణలో బుధవారం జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ శ్రీకాకుళం వారి ఆధ్వర్యంలో జిల్లాస్థాయి అండర్ 14, 17 బాలురు, బాలికలు పోటీల ఎంపిక కార్యక్రమం జరిగింది. గేమ్స్ నెట్ బాల్ రగ్బీ, వెయిట్ లిఫ్టింగ్, రూప్ స్కిప్పింగ్ ఎంఎల్‌సి, టెక్కలి అభ్యర్థి అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, ఎంపిపి సరోజనమ్మ, సర్పంచ్ సుజాతమ్మ, ఉపసర్పంచ్, వ్యాయామ ఉపాధ్యాయులు, బాడాన నారాయణరావు, కెకె రామ్‌రెడ్డి, పి.తిరుపతిరావు, జగ్గమ్మ, ఆది శేషు, పి.వి.రమణ, వాసుదేవరావు, లక్ష్మణరావు, లక్ష్మినారాయణ, కృష్ణ, శ్రీను, శ్యామలరావు, తదితరులు పాల్గొన్నారు.

### మీ ఇంటికి, మీవార్డుకి

## మంచి జరిగితేనే మాకు ఓటు వేయండి

### –ఎమ్మెల్యే రెడ్డి శాంతి



**హిరమండలం, నవంబర్ 9 ప్రభాతవార్త :** మీకు మీ ఇంటికి, మీ గ్రామానికి, మీ వార్డుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మంచి చేస్తేనే రానున్న 2024 సంవత్సరంలో జరుగు ఎన్నికల్లో ఓటు వేసి మళ్లీ జగనన్నను సిఎం చేయాలని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రమైన హిరమండలం 1వ సచివాలయం పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఎమ్మెల్యే శాంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శాంతి గడపగడపకు వెళ్లి ప్రజలు అందుకుంటున్న సంక్షేమ పథకాలు సక్రమంగా అందుకుంటున్నారా లేదా అని ఆరా తీశారు. ఎమ్మెల్యే వెంట పిఎసిఎస్ అధ్యక్షులు అంధవరం వెంకట్ సురేష్, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షులు మీసాల రామకృష్ణ, సర్పంచ్ దేవుదల సుందరమ్మ పోలయ్య, వార్డు మెంబర్లు బూర లచ్చయ్య, గొర్లె సురేష్, తోనింగి తవుడు, పొట్నూరు లక్ష్మి, టి.మాధవరెడ్డి, ఎంపిటిసి తట్ల శంకరరావు, మండల కోఆప్షన్ మెంబర్ విష్ణుప్రసాద్ పండా ఎంపిడిఓ బి.శైలజ, ఈఓ పి.రాంబాబు, ఎ.నర్సింగరావు, నాయకులు, కార్యకర్తలు, వాలంటీర్లు పాల్గొన్నారు.

## గురువు ఆశీస్సులు తీసుకున్న శిష్యులు



**పలాస, నవంబర్ 9 ప్రభాతవార్త :** వైద్యవృత్తిలో తమకు మార్గదర్శకులైన మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజును కలిసి ఆశీస్సులు తీసుకున్న పిహెచ్‌సిలో పని చేస్తున్న మెడికల్ ఆఫీసర్స్. ఉన్నత వైద్య విద్యను అభ్యసించి మరింత ఎక్కువ మందికి సేవలందించాలనే ఉద్దేశ్యంతో పోస్టు గ్రాడ్యుయేషన్‌లో చేరనున్న సందర్భంలో మంత్రి డాక్టర్ సీదిరిని కలిసిన వైద్యులు, వీరికి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి. వీరిలో డాక్టర్ సురేష్‌కుమార్ జెన్నా, డాక్టర్ కె.మనోహర్, డాక్టర్ ఎం.ప్రసాద్‌రెడ్డి, డాక్టర్ జె.గౌతమ్, డాక్టర్ శరత్‌చంద్ర శివకుమార్ ఉన్నారు. మందస మండలం ఎంపిపి డొక్కరి దానయ్య, పలాస మండలం ఎంపిపి ప్రతినిధి ఉంగ సాయి కృష్ణ పాల్గొన్నారు.

## అయ్యప్పస్వాములు, భవానీ భక్తులకు సహపంక్తి బిక్ష



**టెక్కలి, నవంబర్ 9 ప్రభాతవార్త :** కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ కిల్లి కృపారాణి దంపతులు వారి స్వగృహంలో బుధవారం కార్తీక మాసం పర్వదినం సందర్భంగా అయ్యప్ప స్వాముల భక్తులకు, భవానీ భక్తులకు సహపంక్తి బిక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి ప్రతినిధి సత్తారు సత్యం, టిబిజె గుప్తా,పావనిరాణి, మాజీ సర్పంచ్, 4వ ఎంపిటిసి శ్రీధర్‌రెడ్డి, గోరింట కృష్ణ, చింతాడ పార్వతీశం మాస్టర్ దంపతులు, మాధవ్, బొడ్డేపల్లి శ్రీను, కార్తీక్‌స్వామి, లక్ష్మీపతి, జీవన్, బడ్డ రాజేష్, రమేష్, వెంకీస్వామి, కళా హరీష్ పలువురు పాల్గొన్నారు.

### ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో

## కాళీపట్నం రామారావు జయంతి వేడుకలు



**పాతపట్నం, నవంబర్ 9 ప్రభాతవార్త :** పాతపట్నం మోడరన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం ప్రముఖ సాహితీ వేత్త కాళీపట్నం రామారావు 98వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సూరి చంద్రరావు ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించి మాట్లాడుతూ కా.రా మాస్టర్ జిల్లా వాసిగా, కథానిలయాన్ని ఏర్పాటు చేసి ప్రపంచ ఖ్యాతిని గడించారని అన్నారు. ఆయన కథలన్నీ సమాజ ప్రతిబింబాలని కొనియాడారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ చత్రపతి మాట్లాడుతూ కథ సాహిత్యాన్ని సుసంపన్నం చేసిన చిరస్మరణీయులు కా.రా గారని అన్నారు. ప్రముఖ కథా రచయిత, గాయత్రి కళాశాల తెలుగు విభాగాధిపతి భమిడిపాటి గౌరీశంకర్ మాట్లాడుతూ కథా సాహిత్యం కారా మాస్టర్‌ది అద్వితీయమైన ముద్ర అని యజ్ఞం వంటి కథల ద్వారా కేంద్ర సాహిత్య పురస్కారాన్ని గ్రహించి శ్రీకాకుళం జిల్లా పేరును సాహితీ చరిత్రలో సుస్థిరం చేసిన కథక చక్రవర్తి కారా మాస్టర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## హాస్టల్ విద్యార్థినిల ఆరోగ్య తనిఖీ



**జలుమూరు, నవంబర్ 9 ప్రభాతవార్త :** మండలంలోని కరవంజ మోడల్ స్కూల్, కాలేజీలో ఇంటర్ హాస్టల్ విద్యార్థినిల ఆరోగ్య పరిస్థితులను జలుమూరు వైద్యాధికారి తాడేల శ్రీకాంత్ బుధవారం తనిఖీలు చేశారు. హాస్టల్‌లో 96 మందికి 92 మంది హాజరు అయినట్లు వార్డెన్ తెలిపారు. ఈ 92 మంది విద్యార్థినిలకు ఆరోగ్య తనిఖీలు చేయగా ఎవరికి ఎటువంటి రోగాలు లేవని వైద్యాధికారి నిర్ధారించి తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డెన్, ఎఎన్ఎం చిన్నరాజులు పాల్గొన్నారు.



## సంతాపం వ్యక్తం చేసిన దాన్య

**మందస, నవంబర్ 9 ప్రభాతవార్త :** మందస మండలం సువర్ణపురం పంచాయతీ నాతుపురం బొడ్డులూరు గ్రామానికి చెందిన అత్యంత ఆప్తులు వైసీపీ సీనియర్ నాయకుడు బొడ్డు తాతారావు మృతి చెందిన విషయం తెలుసుకుని ఎంపిపి డొక్కరి దానయ్య బుధవారం అంత్యక్రియలకు హాజరయ్యారు. తాతారావు పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. పార్టీకి చేసిన సేవలు స్మరించుకుంటూ తాతారావు మరణం వైసీపీకి తీరని లోటని ఆ కుటుంబానికి అండగా ఉంటామని ఈ సందర్భంగా తెలియజేశారు. అంత్యక్రియలకు అగ్నికుల క్షత్రియ మండల అధ్యక్షులు బొడ్డు ఉమాపతి, బహడపల్లి సర్పంచ్ బత్తిని వెంకట్, సువర్ణపురం వైసిపి అధ్యక్షులు జుత్తు శంకర్ తదితరులు హాజరయ్యారు.

# విద్యార్థులు ఆటలలో రాణించాలి : డిప్యూటీ సీఎం



**సాలూరు, నవంబర్ 9 ప్రభాతవార్త :**
సాలూరు మండలం పి.ఎస్.బొడ్డ వలసలో ఉన్న డాక్టర్ బి.అంబేడ్కర్ గురకుల (బాలుర) పాఠశాలలో జిల్లా స్పోర్ట్స్ కోఆర్డినేటర్ బలగ చంద్రకళ ఆధ్వర్యంలో అండర్ -14,17 బాయ్స్, గర్ల్స్ కు నియోజవర్గ స్థాయి స్కూల్‌గేమ్స్ నిర్వహించగా ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర ముఖ్య అతిథిగా హాజరయ్యారు. బుధవారం ఉదయం రాజన్నదొర చేతుల మీదుగా ఫుట్‌బాల్, కబడ్డీ, ఖోఖో గేమ్స్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు ఆటలలో రాణించి అందనంత ఎత్తుకు ఎదగాలని, బాగా చదువుకుని కుటుంబ సభ్యులకు, వారి పుట్టిన ఊరుకి మంచి పేరు తేవాలని కోరారు. తరువాత చంద్రకళ మాట్లాడుతూ నియోజకవర్గంలో ఉన్న మూడు మండలాల్లో 34 స్కూల్స్ నుంచి 540 మంది విద్యార్థినీ, విద్యార్థులు ఆ ఆటలలో పాల్గొంటారని తెలిపారు. మున్సిపల్ వైస్ చైర్మన్ వంగపండు అప్పలనాయుడు, పప్పల లక్ష్మణ, గొర్లె వెంకటరమణ, ప్రిన్సిపల్ శ్రీరాములు, పి.డి విద్యాసాగర్, స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నాడు-నేడు పనులు నిర్లక్ష్యం చేయొద్దు!



**పాచిపెంట, నవంబర్ 9 ప్రభాతవార్త :**
సీఎం జగన్మోహన్‌రెడ్డి విద్యాభివృద్ధికి పెద్దపీట వేసి కోట్లాది రూపాయలు వ్యయంతో నాడు-నేడు కార్యక్రమాన్ని ప్రారంభించారని వాటిని తుచా తప్పకుంఆ సంబందిత పాఠశాలల హెచ్.ఎం ఎస్.ఎం.సి కమిటీ పర్యవేక్షణ అధికారులు అమలు చేయాల్సిన బాద్యత ఉందని ఎంపిడిఒ లక్ష్మీకాంత్ తెలిపారు. స్థానిక వెలుగు కార్యాలయంలో బుధవారం మద్యాహ్నం ఉపాధ్యాయులు ఐసిడిఎస్ సిబ్బందితో సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఎంపిడిఒ మాట్లాడుతూ నాడు-నేడు కార్యక్రమంలో పాచిపెంట మండలం ప్రగతి వెనుకబడి ఉందని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరూ బాద్యతగా నడుచుకుని నాడు-నేడు పనులు చేపట్టాలని ఆయన కోరారు. మండలంలో 241 పాఠశాలల ఉన్నప్పటికీ 48 పాఠశాలలకు నాడు-నేడు కింద పాఠశాల మౌళిక సదుపాయాల నిమిత్తం తొమ్మిది కోట్ల 60 లక్షల 57 వేల 57 రూపాయలు మంజూరయ్యాయని ఈ మొత్తంలో ఆయా పాఠశాలకు సంబందించిన అకౌంట్లో నాడు-నేడు కింద ఒక కోటి 41 లక్షల 94 వేల రూపాయలు జమ అయ్యిందని ఆయన తెలిపారు. ప్రభుత్వం నాడు -నేడు పనులు చేపట్టడానికి డబ్బులు జమ చేసినప్పటికీ సంబందిత పాఠశాల హెచ్.ఎం ఎస్ఎంసి కమిటీ సభ్యులు ఖర్చు పెట్టడంలో వెనుకంజ ఉన్నారని ఆయన అన్నారు. మొదట మంజూరైన నాడు -నేడు పనులు పర్యవేక్షణలో భాగంగా వెలుగు ఎపిఎం సత్యనారాయణ మండలంలో గల పాఠశాలలో పర్యవేక్షించినప్పటికీ పాఠశాలలో నాడు-నేడు పనులు అసంతృప్తిగా ఉన్నాయని పాఠశాలలో పనులకు సంబందించిన రికార్డులు నిర్వహణ చేయట్లేదని ఆయన ఆరోపించారు. నాడు-నేడు పనులు చేపట్టడానికి అవసరమైన సాంకేతిక సలహాలు ఇచ్చేందుకు అన్ని వేళలో అందుబాటులో ఉంటానని ఐటిడిఎ ఇంజనీరింగ్ శాఖ అసిస్టెంట్ ఇంజనీరు సత్యనారాయణ అన్నారు. నాడు-నేడు కింద చేపట్టిన పనులు ఏ రోజుకా రోజు ఎంత పని చేశారో అన్నది రికార్డు చేసి అప్లోడ్ చేయాల్సిన బాద్యత సంబందిత హెచ్‌ఎంలకు ఉందనే ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిణి విద్యాశాఖ అధికారి జోగారావు, పాఠశాల ప్రదానోపాధ్యాయులు ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు ఇందిరా తదితరులు సచివాలయం ఇంజనీరింగ్ అసిస్టెంట్లు అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా న్యాయసేవల దినోత్సవం




**కురుపాం, నవంబర్ 9 ప్రభాతవార్త :**
జ్యుడిషియల్ ఫస్ట్‌క్లాస్ కోర్టులో న్యాయ సేవల వ్యవస్థాపక దినోత్సవాన్ని బుధవారం ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంఆ కోర్టు ఆవరణలో జరిగిన న్యాయ అవగాహన సదస్సులో న్యాయమూర్తి ఇ.ఆంజనేయులు మాట్లాడుతూ ప్రతీ పేదవారికి న్యాయసహాయం అందించాలని రాజ్యాంగంలోని ఆర్టికల్ 39ఎలో పేర్కొన్నారని, ఈ మేరకు సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ పి.ఎన్.భవపతి చైర్మన్‌గా ఉన్న కమిటీ ఇచ్చిన నివేదిక ప్రకారం న్యాయసేవల చట్టం 1987 రూపుదిద్దుకున్నట్టు తెలిపారు. చట్టానికి అనుగుణంగా జాతీయస్థాయి, రాష్ట్రస్థాయి జిల్లాస్థాయి, మండల స్థాయిల్లో న్యాయసేవల అథారిటీలు ఏర్పాటు జరిగిందనానరు. పేదల ఇళ్లకు వెళ్ళి న్యాయ సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. లోక్ అదాలత్‌లుపై కేసులు సత్వర పరిష్కారంపై ఇంటింటా న్యాయసహాయం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 12న జరగబోయే మెగా లోక్‌అదాలత్‌ను విజయవంతం చేయాలని కక్షిదారులను న్యాయమూర్తి కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది బరాటం చంద్రమౌళి, లోక్ అదాలత్ సభ్యుడు గోరారి వెంకటరావు, పేరా లీగల్ వలంటీర్లు, అంధవరపు కోటేశ్వరరావు, మోణంగి పృద్వీరాజ్, బాలసింగి గోవింద, రాజేష్, పోలీస్, కోర్టు సిబ్బంది అధిక సంఖ్యలో కక్షిదారులు పాల్గొన్నారు.

# వెల్లివిరిసిన ఆధ్యాత్మిక శోభ



**గరివిడి, నవంబర్ 9 ప్రభాతవార్త :**
స్థానిక సూర్యసదనంలో వేమకోటి సూర్యనారాయణశర్మ నేతృత్వంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు వైభవంగా జరిగాయి. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తితత్వంలో వ్రతాలు నిర్వహించారు. వేద పండితులు మంత్రోచ్ఛరణలతో భక్తులు వ్రతాలను ఆచరించారు. కార్తీకపౌర్ణమి సందర్భంగా సూర్యపీఠం వ్యవస్థాపక అనువంశిక వేదపండితులైన సూర్యనారాయణశర్మ ఉచితంగా సత్యనారాయణ వ్రతాలు నిర్వహించగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని వ్రతాలను నిర్వహించుకున్నారు. అలాగే ఈశ్వరునికి అబిషేకాలు భక్తజనావళి నిర్వహించి భక్తి ప్రపత్తులను ప్రదర్శించుకున్నారు. భక్తులతో సూర్యపీఠం కిటకిటలాడింది. ఆద్యాత్మిక శోభ వెల్లివెరిసింది. ఆద్యాత్మికోపన్యాసాలు వేద పండితులు మంత్రఘోషతో ఆ ప్రాంగణం మార్మోగింది. సూర్యనారాయణశర్మ ఇతర పండితులు సత్యనారాయణ వ్రత కథను, వ్రత ఆచరించడం వలన కలిగే ప్రయోజనాలు ఇతర ఆద్మాత్మికోపాన్యాసం గావించారు. భక్తులు భక్తి పారవశ్యంలో మునిగిపోయారు.

# నాటు సారా తయారీ కేంద్రంపై మెరుపు దాడులు



**పార్వతీపురం రూరల్, నవంబర్ 9 ప్రభాతవార్త :**
440 లీటర్ల నాటు సారా, 600 నాటు సారా ప్యాకెట్లు, ప్యాకింగ్ మిషన్, ఒక ద్విచక్ర వాహనం స్వాదీనం, ఒకరు అరెస్టు, మరో ముగ్గురిపై కేసు నమోదు చేశామని ఎన్‌ఫోర్స్‌మెంటు ఇన్‌స్పెక్టర్ ఎల్ ఉపేంద్ర తెలిపారు. పార్వతీపురం మన్యం జిల్లా సూపరింటెడెంట్ వి.విద్యాసాగర్ స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంటు బ్యూరో అదనపు ఎస్పీ దిలీప్‌కిరణ్ ఆదేశాలమేరకు ఉపేంద్ర ఆధ్వర్యంలో ఆంధ్ర ఒడిసా సరిహద్దు సమీపంలో గల పార్వతీపురం మండలం పనసభద్ర గ్రామ సమీపంలో నాటుసారా ప్యాకింగ్ తయారీ కేంద్రంపై దాడులు చేసి 440 లీటర్ల నాటుసారా, 600 నాటుసారా ప్యాకెట్లు, ప్యాకింగ్ మెషిన్ ఒక ద్విచక్ర వాహనం స్వాదీనం చేసుకుని అదే గ్రామానికి చెందిన కోలక కృష్ణను అరెస్టు చేసి, ఈ కేసులో ప్రేమయం ఉన్న మరో ముగ్గురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలియజేయడం జరింది. ఈ దాడుల్లో స్పెషల్ ఇన్‌ఫోర్స్‌మెంటు బ్యూరో ఇన్‌స్పెక్టర్ ఎల్.ఉపేంద్ర, ఎస్.ఐ శేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

# రాజకీయ పావులుగా కాపులు!

## - ఏ పార్టీలోనైనా వారు తురుపుముక్కలే!!
## - టిడిపిలో మరో కాపు నాయకునికి ఝలక్!!!
## - అదితి జోక్యంపై రాజకీయ గందోరగోళం



**విజయనగరం (ప్రభాత వార్త) :**
పార్టీల ఏదైతేనేం కాపులు రాజకీయ పావులుగా మారారు. ఏ పార్టీకేసి చూసిన ఏముంది గర్వకారణం... కాపు సామాజిక వర్గీయులు తురుపుముక్కలే అయ్యారు. రాజకీయానికి వాడుక అయిన కాపు సామాజిక వర్గం అడుగడుగునా వంచనకు గురవుతూనే ఉంది. అధికార పక్షమైనా, విపక్షమైనా, ఏపక్షమైనా కాపులను వాడుకునే వారే గాని ఆదుకునే వారు కనిపించడం లేదు. ఇదే విషయం విపక్షమైన తెలుగుదేశం పార్టీ సైతం మరోసారి రుజువు చేసింది. ప్రారంభం నుంచి తెలుగుదేశం పార్టీలో కాపు సామాజిక వర్గానికి గుర్తింపు అంతంత మాత్రంగానే కనిపిస్తూ వస్తోంది. అడుగడుగున కాపునేతలకు ఏదో ఒక అవాంతరమే ఎదురవుతోంది. ఆ పార్టీకి చెందిన నేతలు కొందరు కాపు వర్గీయులకు మోకాలడ్డుతూనే ఉన్నారు.

### ఈనాడు కాదు...!

విపక్షమైన తెలుగుదేశంపార్టీలో కాపుసామాజిక వర్గానికి మొండిచేయి చూపించడం ఈనాటి మాటకాదు. ముందునుంచి కూడా అదే పరిస్థితి నెలకొంది. ఎన్నికలు వచ్చాయంటే మాత్రం ఆకాశానికి ఎత్తేస్తారు. ఆ సామాజిక వర్గం లేకపోతే తెలుగుదేశం పార్టీ లేనేలేదని బల్ల గుద్ది మరీ చెబుతారు. ఎన్నికలు అయిపోగానే అసలు కదా మొదలవుతుంది. ఇందుకు ఎన్నో ఉదాహరణలను చెప్పుకోవచ్చు. గతంలో నగరపాలక సంస్థ ఎన్నికల సందర్భంలో ఇదే జరిగింది. ఒకవేళ తెలుగుదేశం పార్టీ గెలిచినట్లయితే ఆ పార్టీనే నమ్ముకుని ఉన్న కాపు సామాజిక వర్గానికి చెందిన ఓ యువ నాయకుని భార్యకు మేయర్ పదవిని ఇవ్వనున్నట్లు నేతలు ప్రకటించారు. ఎన్నికల తరువాత రాష్ట్రస్థాయి పదవి అంటూ ఆ నాయకుడిని నగర కమిటీకి దూరం చేశారు. మరో సంఘటన కూడా ఇప్పుడు తోడైంది. తెలుగుదేశంపార్టీ పట్టణ అద్యక్ష పదవి విషయంలో పాత కథే జరిగింది. ఇప్పటివరకు తెలుగుదేశం పార్టీ పట్టణ అద్యక్ష పదవిలో కాపు సామాజిక వర్గాని చెందిన ఓ యువనాయకుడు బాద్యతలను నిర్వహిస్తున్నారు. అటువంటిది, ఉన్న ఫళంగా ఆ కాపు నాయకుడుని పదవి నుంచి తప్పించి యాదవ సామాజిక వర్గానికి చెందిన మరో యువ నేతకు పదవిని ఇచ్చారు. విషయం తెలుసుకున్న తెలుగుతమ్ముళ్ళు తమ పార్టీలో ఇదే మామూలే కదా అని పెదవి విరిచారు. కారణం ఏదీ లేకుండానే కాపు యువ నాయకుడ్ని పదవి నుంచి తప్పించడం వెనుక రాజకీయ లోగుట్టు లేకపోలేదు. ఆ లోగుట్టు అశోక్‌నికే ఏరుక అంటూ తెలుగుతమ్ముళ్ళు మర్మగర్భంగా నవ్వుకుంటున్నారు.

### తగదునమ్మా అంటూ....!

దీనికి అంతటికీ కారణం తెలుగుదేశంపార్టీకి చెందిన కేంద్ర మాజీ మంత్రి పి.అశోక్‌గజపతిరాజు కూతురు అదితి గజపతిరాజు రాజకీయ జోక్యమేనన్న విమర్శలు గుప్పుమంటున్నాయి. తెలుగుతమ్ముళ్లు కొందరు బహిరంగంగానే ఈ మేరకు వ్యాఖ్యానించడం గమనార్హం. 2019 ఎన్నికల్లో విజయనగరం అసెంబ్లీ స్థానానికి తెలుగుదేశంపార్టీ తరపున అదితి గజపతిరాజు ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. అప్పట్లో అదితి చురుకుగా పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనే వారు. ఎన్నికల తరువాత కూడా కొన్నాళ్ళు అదే రాజకీయ చురుకుదానాన్ని కొనసాగించారు. పార్టీ ప్రక్షాళనకు శ్రీకారం చుట్టారు. నియోజకవర్గం పరిధిలో అందరీ నేతలతో విడివిడిగా మాట్లాడారు. అభిప్రాయాలు తెలుసుకున్నారు. దిశ, నిర్దేశం చేశారు. ఇంకేముంది అశోక్‌గజపతిరాజు వారసురాలు వచ్చేశారని తెలుగు తమ్ముళ్ళు తెగ మురిసిపోయారు. ఈలోగా అనుకోని విధంగా ఆరోగ్య కారణాలతో అదితి రాజకీయాలకు దూరంగా ఉన్నారు. ఆ తరువాత పరిస్థితి మారింది. కనీసం బంగ్లాలో ఉన్న ఎవరినీ కలవకుండా అదితి గజపతిరాజు దూరం పాటిస్తున్నారు. ఎలాంటి పార్టీ కార్యక్రమాల్లో, పత్రికా సమావేశాల్లో పాల్గొనడం లేదు. అశోక్‌గజపతిరాజు ఆద్వర్యంలో మళ్ళీ బంగ్లాలో రాజకీయ కళ ప్రారంభమైంది. ఈ సారి ఎన్నికల్లో సాక్షాత్తూ అశోక్‌గజపతిరాజే పోటీ చేస్తారన్న వాదన ప్రారంభమైంది. ఈ తరుణంలో పరిస్థితులు మారాయి. అదితి గజపతిరాజు ప్రత్యక్ష, పరోక్ష రాజకీయాలకు తెరలేపారన్న విమర్శలు వినవస్తున్నాయి. నియోజకవర్గం పరిధిలో ఇష్టారీతిన నాయకత్వ మార్పు చేస్తున్నారన్న ఆరోపణలు లేకపోలేదు. ఇందులో భాగంగానే సీనియర్ నేతలకు చెక్‌పెడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. దీనిపై పార్టీ క్యాడర్ ఆందోళన చెందుతోంది. అశోక్ గజపతిరాజు ఏ నిర్ణయం తీసుకున్నా అందరూ కూర్చొని మాట్లాడుకోమని సలహా ఇచ్చేవారు. అదితి గజపతిరాజు మాత్రం ఎవరినీ సంప్రదించకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని సీనియర్ నాయకులు గుర్రుగా ఉన్నారు. కానీ అశోక్‌గజపతిరాజుపై ఉన్న గౌరవంతో తెలుగు తమ్ముళ్ళు అసలు విషయాన్ని మింగలేక కక్కలేక కాలం వెళ్లదీస్తున్నారు. ఇదే దోరణి కొనసాగితే ఆ గీత కూడా దాటినా ఆశ్చర్యపోనక్కర్లేదు. కాపు సామాజిక వర్గాన్ని దూరం చేసుకుంటే రానున్న ఎన్నికల్లో నెట్టుకు రాగలమన్న ధీమా పార్టీ నేతల్లో కనిపించడం లేదు. పైగా రాష్ట్ర రాజకీయాల్లో కాపు సామాజిక వర్గంపై విస్తృత చర్చ జరుగుతోంది. ఈ తరుణంలో ఇలాంటి నిర్ణయాలు పార్టీ పుట్టే ముంచుతాయన్న తెలుగు తమ్ముళ్ల ఆందోళనలో అర్థం లేకపోలేదు. ఇప్పటికే పలువురు నేతలు అంటీ ముట్టనట్లు వ్యవహరిస్తున్నారు. మున్ముందు పరిణామాలు దేనికి దారితీస్తాయోనని తెలుగుతమ్ముళ్లు తమలో తాము మధనపడుతున్నారు. ఈ పరిస్థితి తెలుగుదేశం రాజకీయ కార్యకలాపాలపై ఏ మాత్రం ప్రభావం చూపిస్తాయో వేచి చూడాల్సిందే.

# అభ్యుదయ ప్రిన్సిపాల్ శారదకు డాక్టరేట్



**బొబ్బిలి, నవంబర్ 9 ప్రభాతవార్త :**
స్థానిక అబ్యుదయ విద్యాసంస్థల ప్రిన్సిపాల్ చింతా శారధకు డాక్టరేట్ వచ్చింది. అబ్యుదయ విద్యాసంస్థల ప్రిన్సిపాల్‌కు హెచ్ఎస్‌సిఎ యూనివర్సిటీ, ఎక్రిడిటెడ్ బై డే స్ప్రింగ్ ధియలాజికల్ యూనివర్సిటీ (యూఎస్ఎ) ఎఫిలిఏటెడ్‌బై (ఎన్ఏటిఏ) బెంగుళూరు ఇండియా(ఐఎస్ఓ)ఎస్ఎ వారిచే విశాఖ పట్టణంలో ద్వారకా నగర్‌లో ఉన్న డిస్ట్రిక్ట్ లైబ్రరీలో డా.ఆనంద్‌కుమార్ హెచ్ఎస్ ఏయూనివర్సిటీ పౌండర్(చైర్మన్) బిషప్ డా.జూన్ పాల్ ప్రొ.ఎం వి.ప్రసాద్ ప్రముఖులు చేతులు మీదుగా ఆమె డాక్టరేట్ పట్టా అందుకున్నారు. సర్టిఫికేట్స్, మెమెంటో, గోల్డ్ మెడల్, ఐడికార్డులను బహూకరించారు. డాక్టరేట్ (షోషల్ సర్వీస్) వచ్చినందుకు చాలా ఆనందంగా ఉందన్నారు. తమ సిబ్బంది సహకారంతో మరిన్ని సేవలు అందించడానికి కృషి చేస్తానన్నారు.

# 50 ఎకరాలకు నీరు అందలేదు!



**రామభద్రపురం, నవంబర్ 9 ప్రభాతవార్త :**
మండల పరిధిలోగల కొట్టక్కి, తారాపురం, మిర్తివలస గ్రామాల సుమారు 200 ఎకరాల భూమి సేద్యం కోసం ఎత్తిపోతల పథకం కొన్ని సంవత్సరాల కిందట వట్టిగెడ్డలో నిర్మించారు. ప్రస్తుతం ఈ పకం ద్వారా కనీసం యాభై ఎకరాలకు నీరు అందలేదని పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని ఆయకట్టుదారుల తరపున ముల్లు తిరుపతి ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు అన్ని విధాలుగా కృంగదీసిందని ఆయకట్టు దారులు వాపోయారు. ఈ నష్టాన్ని ఇటీవల దైవ ఆరాధనకు కొట్టక్కి గ్రామానికి వచ్చిన డిప్యూటీ సిఎం పీడిక రాజన్నదొరకు సదరు నష్టాన్ని జడ్పీటీసీ అప్పికొండ సరస్వతమ్మ, వైఎస్సార్ సిపి మండల నాయకురాలు నిర్మల కుమారి క్షుణ్ణంగా వివరించారు. ట్యాంకుల వద్ద రక్షిత గోడలు లేవని పైపులు పూర్తిగా లీకవుతున్నాయని మెంటినెన్స్ ఆయకట్టు రైతులు భరిస్తున్నారని, ఇందుకై తగు చర్యలు తీసుకుని రైతులను ఆదుకోవాలని విన్నవించగా ఇందుకు స్పందిస్తూ సమస్య పరిష్కారానికి అధికారులకు ఆదేశిస్తామన్నారు. ఈ సమావేశంలో ఆయకట్టుదారులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం విజయనగరం
పార్వతీపురం మన్యం
25 Glorious years
వార్త
గురువారం, 10 నవంబర్ 2022

# శ్రీరామా..! ప్రక్షాళన చేయకుంటే ప్రమాదమే!!

## - భ్రష్టుపట్టిన ఇంజనీరింగ్ విభాగం
## - వీళ్లదే 'ప్లానింగ్' - వాళ్లదే 'రెవెన్యూ'
## - ప్రజారోగ్యానికి అనారోగ్యం



**విజయనగరం కార్పొరేషన్, నవంబర్ 9 ప్రభాతవార్త :**
విజయనగరం నగరపాలకసంస్థలో పరిపాలన గాడితప్పింది. అన్ని విభాగాల్లోను నిర్లక్ష్యం రాజ్యమేలుతోంది. ముఖ్యంగా అధికారయంత్రాంగాన్ని అప్రమత్తం చేస్తూ నగర ప్రజలకు మెరుగైన సేవలందించాల్సిన పాలకవర్గం కనుచూపు మేరలో నగరపాలక సంస్థ కార్యాలయం వైపు కన్నెత్తి చూడటం లేదు. ఫలితంగా పాలకవర్గ సభ్యులు, అధికారుల మధ్య సమన్వయం కొరవడిందనే విమర్శలు ఉన్నాయి. పాలకవర్గం మౌనంగా ఉండటంతో వివిధ విభాగాల పనితీరు కూడా అస్తవ్యస్థంగా తయారైందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రధానంగా నగరపాలక సంస్థ ఇంజనీరింగ్, రెవెన్యూ, టౌన్‌ప్లానింగ్, ప్రజారోగ్య విభాగాల్లో అధికారులు, ఉద్యోగులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శలు ఉన్నాయి. నగరపాలకసంస్థకు వచ్చే రెవెన్యూ కన్నా, వీరికి వచ్చే ఆదాయమే మిన్న అని ఆరోపణలు వినిపిస్తున్నాయి. టౌన్‌ప్లానింగ్‌కు సెక్షన్‌కు సంబంధించి ప్లాన్‌ల అనుమతికి పైసలు ఇవ్వాల్సిందేనని, ఆఖరికి పన్నుల మదింపునకు కూడా రెవెన్యూ ఉద్యోగులకు చేయి తడపాల్సిందేనని ప్రచారం జరుగుతోంది. ఆయా విభాగాలపై గతంలో ప్రత్యేక అధికారిగా పని చేసిన జిల్లా కలెక్టర్ హరిజవహర్‌లాల్, ఎమ్మెల్యే కోలగట్ల వీరభద్రస్వామి ఎన్నిసార్లు హెచ్చరించినా, అసంతృప్తి వ్యక్తం చేసిన అధికారులు, ఉద్యోగుల్లో ఏ మాత్రం మార్పు కనిపించడం లేదు. రెవెన్యూ విభాగంలో సంవత్సరాల తరబడి కుర్చీ కదలకుండా ఒకేచోట పని చేస్తున్న కొంత మంది రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లపై ఆరోపణలు వస్తున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. ఇంజనీరింగ్ విభాగం పనితీరు కూడా అత్యంత దారుణంగా తయారైంది. ప్రజారోగ్య విభాగం పనితీరు అంతకంటే ఘోరంగా ఉంది. తెలుగు దేశంపాలనలో ప్రసాదుల రామకృష్ణ మున్సిపల్ చైర్మన్‌గా వ్యవహరించిన సమయంలో పురపాలన పూర్తిగా గాడి తప్పింది. ప్రస్తుతం అలాంటి పరిస్థితులు పునరావృతం అవుతున్నాయని నగర ప్రజలు వాపోతున్నారు. ఇదిలా ఉండగా ప్రజలకు పాదర్శకమైన సేవలను సకాలంలో సత్వరమే అందించేందుకు ఏర్పాటు చేసిన వార్డుసచివాలయ వ్యవస్థ పనితీరు కూడా ఘోరంగా తయారైంది. నగరంలో సచివాలయాల కమిటీలపై జిల్లా కలెక్టర్ సూర్యకుమారి ఎప్పటికప్పుడు అసంతృప్తి వ్యక్తం చేస్తూ ఉన్నారు. ఇప్పటికైనా నగరపాలక సంస్థ కమిషనర్ రెడ్డి శ్రీరాములునాయుడు పూర్తిస్థాయిలో దృష్టిసారించి ప్రక్షాళన చేస్తే తప్ప పాలనా వ్యవస్థ గాడిలో పడే పరిస్థితులు కనిపించడం లేదు.

# ఇరు వర్గాల ఘర్షణ..కౌన్సిలర్‌కు గాయాలు



**నెల్లిమర్ల, నవంబరు 9 ప్రభాతవార్త :**
నెల్లిమర్ల రైల్వే అండర్ వే వంతెన సమీపంలో మంగళవారం రాత్రి ఇరు వర్గాల మధ్య జరిగిన ఘర్షణలో నెల్లిమర్ల 7వ వార్డు కౌన్సిలర్ మైపాడ ప్రసాద్‌కు గాయాలయ్యాయి. ఈ ఘర్షణలో ఆయన కుడిచేయి విరిగింది. వెంటనే మిమ్స్ ఆసుపత్రిలో చేరి చికిత్స పొందుతున్నారు. అలాగే అవతలి వర్గానికి చెందిన జి.సతీష్, మురళిలకు కూడా గాయాలవడంతో పోలీసులు చికిత్స నిమిత్తం విజయనగరం సర్వజన ఆసుపత్రికి తరలించారు. ఇరు వర్గాల వారు ఇచ్చిన ఫిర్యాదుల మేరకు పోలీసులు వేర్వేరు కేసులను నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇరు వర్గాలకు చెందిన చెరో నలుగురు పై వంతున మొత్తం ఎనిమిది మందిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

# ప్రసాదుల చేతికి టీడీపీ నగర పార్టీ పగ్గాలు



**విజయనగరం (ప్రభాత వార్త) :**
తెలుగుదేశం పార్టీ నగర పార్టీ అధ్యక్షునిగా ప్రసాదుల ప్రసాద్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. సుమారు ఆరు నెలల క్రిందట తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో నగర పార్టీ అధ్యక్షునిగా కర్రోతు నర్సింగరావు ఎన్నికయ్యారు. అయితే ముందుగా అనుకున్న అవగాహన మేరకు నగర పార్టీ అధ్యక్ష స్థానంలో మార్పు తీసుకువచ్చినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఈనేపథ్యంలోనే బుధవారం టీడీపీ పార్టీ కార్యాలయం అశోక్ బంగ్లాలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఈ విషయాన్ని నగర పార్టీ అధ్యక్షులు ప్రసాదుల ప్రసాద్ వెల్లడించారు. గత ఆరు నెలలుగా నగర పార్టీ పటిష్టతకోసం కర్రోతు నర్సింగరావు అధ్యక్షతన పలు కార్యక్రమాలను చేపట్టామన్నారు. సుమారు 113 పార్టీ కార్యక్రమాలను నగర పరిధిలో నిర్వహించామన్నారు. ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలను స్పందన కార్యక్రమంలో కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చామని, నగరంలోని పలు సమస్యలను కూడా నగరపాలక సంస్థ దృష్టికి తీసుకువెళ్లామన్నారు. ఇప్పుడు అదేరీతిలో అందరి సహకారంతో పార్టీని ముందుకు నడిపించడానికి తనవంతు కృషి చేస్తానని ప్రసాదుల ప్రసాద్ తెలిపారు. అనంతరం పార్టీ అధ్యక్షులుగా కర్రోతు నర్సింగరావు నుండి ప్రసాదుల ప్రసాద్ బాధ్యతలు స్వీకరించారు. టీడీపీ నియోజకవర్గ నాయకుల సమక్షంలో పార్టీ కండువాను ప్రసాదుల ప్రసాద్ మెడలో వేసి నూతన అధ్యక్షునికి కర్రోతు నర్సింగరావుతో సహా పార్టీ నాయకులందరూ అభినందనలు తెలిపారు. ఇదిలా ఉండగా ఇంతవరకు నగర పార్టీ కమిటీలో అధ్యక్షులుగా కర్రోతు, ప్రధాన కార్యదర్శిగా ప్రసాదుల ప్రసాద్ బాధ్యతలు నిర్వర్తించారు. ఇప్పుడు తాజా నిర్ణయంతో అధ్యక్ష స్థానంలోకి ప్రసాదుల ప్రసాద్ రావడంతో ప్రధాన కార్యదర్శి పదవికి ఖాళీ ఏర్పడింది. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఐవిపి రాజు, పార్టీ నాయకులు కంది మురళీనాయుడు, విజ్జపు ప్రసాద్, పొగిరి పైడిరాజు, షేక్ బాష, బెవర భరత్, కంది చంద్రశేఖర్, మైలపల్లి పైడిరాజు, బుజ్జి, కిలాన మహేష్, రమేష్, గంటా రవి, తెలుగుయువత నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# న్యాయసేవలను సద్వినియోగం చేసుకోవాలి : జడ్జి వాణి




**శృంగవరపుకోట, నవంబర్ 9 ప్రభాతవార్త :**
న్యాయసేవలను సద్వినియోగం చేసుకోవాలని ఎస్.కోట మున్సిఫ్‌కోర్టు జూనియర్ సివిల్ జడ్జి సబ్బవరపు వాణి తెలిపారు. బుధవారం ఎస్.కోటలోని జూనియర్ సివిల్ జడ్జి సబ్బవరపు వాణి ఆద్వర్యంలో న్యాయసేవల దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు న్యాయ సేవలను అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా జూనియర్ కళాశాలలో జరిగిన సమావేశంలో జడ్జి సబ్బవరపు వాణి మాట్లాడుతూ తెలుపు రంగు రేషన్ కార్డు కలిగి ఉండి, మూడు లక్షల లోపు తలసరి ఆదాయం ఉన్నవారు అవసరమైన పక్షంలో ఉచిత సహాయం కోసం దరఖాస్తు చేసుకోవచ్చునని జడ్జి సబ్బవరపు వాణి తెలిపారు. ఈ ర్యాలీలో వసంతంశ్రీను, బి.సత్యనారాయణ, టివిఆర్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## బాబు బిందేశ్వరి ప్రసాద్ మండల్ విగ్రహం పెట్టాలి

### డాక్టర్ తుళ్ళి చంద్రశేఖరరావు యాదవ్



అల్లిపురం, నవంబర్ 9, ప్రభాతవార్త

వైయస్సార్సీపీ రాష్ట్ర బీసీ సెల్ అధ్యక్షులు ఆంధ్రరాష్ట్ర శాసనమండలి ప్రభుత్వ విప్ జంగా కృష్ణమూర్తి ని విశాఖపట్నం విచ్చేసిన సందర్భంగా రాష్ట్ర బీసీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా డాక్టర తుళ్ళి చంద్రశేఖర్‌రావు కలిసారు. బడుగు బలహీన వర్గాలకువ ఓబీసీ రిజర్వేషన్లు గురించి పోరాడి సాదించిన బీసీ మండల్ విగ్రహాన్ని బీచ్ రోడ్డులో పెట్టవలసిందిగా తుళ్ళి చంద్రశేఖర్‌రావు యాదవ్‌వినతి పత్రం ఇచ్చి ప్రభుత్వానికి విన్నవించమని కోరారు. రాష్ట్ర ప్రభుత్వ బీసీ సంఘల విప్ జంగా కృష్ణమూర్తి కూడా ప్రభుత్వ దృష్టికి తీసుకుని వెళ్తానని సానుకూలంగా స్పందించడం జరిగింది. డాక్టర్ తుళ్ళి చంద్రశేఖరరావు మాట్లాడుతూ బాబు బిందేశ్వర్ ప్రసాద్ మండల్ బీహార్ ముఖ్యమంత్రిగా బడుగు బలహీన వర్గాలు ప్రజలు జ్యోతిబాపూలే తర్వాత బీపీ మండల్ నే ఆరాధించేవాళ్ళు ఆయన విగ్రహం పెట్టడం వల్ల బడుగు బలహీన వర్గాలకు ఉద్యోగాల్లో చదువుల్లో ఓబీసీ రిజర్వేషన్లు పోరాడి సాధించినందుకు గాను కృతజ్ఞతగా వారు ఆశ నెరవేరుతుందన్నారు.

## ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సభను విజయవంతం చేయండి

### గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి వెల్లడి

అగనంపూడి, నవంబర్ 9, ప్రభాతవార్త



ప్రధానమంత్రి నరేంద్రమోడీ సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి అన్నారు. బుధవారం అగనంపూడి కళ్యాణ మండపం లో జరిగిన వార్డు సిబ్బంది వాలంటరీ సమావేశంలో ఆయన ముఖ్య అతిదిగా పాల్గొని మాట్లాడారు. విశాఖకు అనేక అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభోత్సవానికి విచ్చేస్తున్న ప్రధాన నరేంద్రమోడీని సబను విజయవంతం చేయండి అని పిలుపునిచ్చారు. కప్రతి ఒక్కరు కృషి చేయలని ఆయన తెలిపారు. విశాఖ కలగా ఉన్యన రైల్వే జోన్ భోగాపురం ఎయిర్‌పోర్ట్ ఆధునీకరణ పనులు శంకుస్థాపనకు చేస్తారని తెలిపారు. ప్రతి ఒక్కరు కూడా ఈ కార్యక్రమాన్ని విజయవంతంకి కృషి చేయాలని కోరారు. ఈసమావేశంలో జోనల్ కమిషనర్ సింహాచలం వార్డు సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

## 18సం.లు నిండితే ఓటరుగా నమోదు అవ్వాలి

### ఓటర్లు నమోదుపై అవగాహన ర్యాలీ

అనకాపల్లి, ప్రభాతవార్త

18ఏళ్లు నిండిన ప్రతి వారూ ఓటరుగా నమోదు చేసుకోవాని జిల్లా కలెక్టర్ రవిపట్టన్‌శెట్టి పిలుపు నిచ్చారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు బుధవారం రింగురోడ్డు నుంచి ఓటర్ల నమోదుపై నిర్వహించిన వఅవగాహనా ర్యాలీని ఆయన జెండాను ఊపి ప్రారంబించారు. జిల్లాలో ఇప్పటి వరకు 12లక్షల 68వేల 900మంది ఓటర్లుగా నమోదయ్యాలని, ఓటర్ల జాబితాను అన్ని నియోజకవర్గం కేంద్రాల్లో ప్రదర్శించామన్నారు. వాటిపై ఏమైనా అభ్యంతరాలుంటే సంబందిత కార్యాలయ అధికారులకు ఫిర్యాదు చేయొచ్చు అన్నారు. ఓటు హక్కు రాజ్యాంగం కల్పించిన హక్కు అదేవిధంగా ఓటరుగా నమోదైన వాళ్ళు ఓటును వినియోగించుకోవడం బాద్యతగా గుర్తించలన్నారు. గురువారం నుంచి ప్రతి పోలింగ్ స్టేషన్లో డ్రాఫ్ట్ పబ్లికేషన్ ఉంటుందన్నారు. ఓటర్ నమోదుకు ప్రత్యేక డ్రైవ్‌లను నిర్వహజుస్తున్నామన్నారు. ఈ ర్యాలీలో డిఆర్‌ఓపి వెంకటరమణ, ఆర్డిఓ దివాకర్ తాసిల్దార్ శ్రీరామ్మూర్తి ఏఎమ్‌ఏ, హిమాంసు శేఖర్ జూనియర్ కళాశాలు, ఏఎంఏ ఇంగ్లీషు మీడియం మున్సిపల్ హైస్కూల్ తదితర పాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

### జన సైనికుల ఆధ్వర్యంలో

## మంచినీటి పైపులైన్లు మరమ్మత్తు

అనకాపల్లి, ప్రభాతవార్త



కూండ్రాం గ్రామంలో జనసేన పార్టీ నాయకులు జనసైనికులు వీర మహిళాలు సహకారంతో కూండ్రాం బాల్క్ మిల్క్ కూలింగ్ సెంటర్ వద్ద ఉన్నకుళాయి 3నెలలు నుంచి కనీసం మరమ్మత్తులు చెయ్యని పంచాయితీ వాటర్ కుళాయి మరియు రోడ్డు ను మరమ్మత్తులు చేయ్యడం జరిగింది. ఈ కుళాయి నీరు ఎటువైపు వేళ్లే మార్గం లేక రోడ్డు మీదుగా వెళ్ల్లడం వాళ్ల రోడ్డు మొత్తం గుంతలు గుంతలు మారిపోయిందాన్నారు. దీని కూండ్రాం జనసేన పార్టీ సైనికులు దృష్టిలో పెట్టుకుని రోడ్డు మార్గంలో వెళ్ళే ప్రయాణికులు ఇబ్బంది కలిగించకుండా పని పూర్తి చెయ్యడం జరిగిందన్నారు.

## జంగా కృష్ణమూర్తికి ఘన సన్మానం

ఆరిలోవ, నవంబర్ 9, ప్రభాతవార్త



రాష్ట్ర బీసీ కార్యాలయంలో చిన్న వాల్తేర్‌లో బుధవారం నగర బీసీ కార్యాలయం చిన్న వాల్తేరులో బుధవారం నగర బీసీ సెల్ అధ్యక్షులు సత్యాల సాగరిక ఆద్వర్యంలో శాసనమండలి ప్రభుత్వ విప్ వైయస్సార్సీపీ రాష్ట్ర బీసీ సెల్ అధ్యక్షులు జంగా కృష్ణమూర్తికి ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ కమిషన్ నెంబర్ పక్కి దివాకర్ , రాము పాత్రుడు, వార్డు బీసీ ప్రెసిడెంట్ సత్యాల వెంకట్, టి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బ్లాక్ ఫంగస్‌తో బాధపడుతున్న వ్యక్తికి రూ.50వేలు సాయం

### -11వ వార్డు వైసీపీ కార్యకర్తల చొరవ మేయర్ చేతుల మీదుగా చెక్కు అందజేత

ఆరిలోవ, నవంబర్9, ప్రభాతవార్త



బ్లాక్ ఫంగస్‌తో బాదపడుతున్న వ్యక్తికి జీవీఎంసీ 11వ వార్డు వైసీపీ కార్యకర్తలు అండగా నిలిచారు. మేమున్నామంటూ తలో చేయి వేసుకుని రూ.50వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని పోగు చేసుకున్నారు. 11వ వార్డుకు చెందిన వైసీపీ కార్యకర్తల విజయ్ కుమార్‌కు ఫంగస్ సోకి కొన్నాళ్లగా అనారోగ్యంతో బాదపడు తున్నారు. ఆయన్ను అన్ని విధాలుగా ఆదుకుంటామని సహచర కార్యకర్తలు హామీ ఇచ్చారు. బుధవారం ఆ వార్డు వైసీపీ కార్యాలయంలో మేయర్ గొలగాని హరివెంకటకుమారి చేతుల మీదుగా రూ.50వేల చెక్కును అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. కార్యకర్తలు చూపిన చొరవను మేయర్ అభినందించారు. విజయ్ కుమార్ తొందరగా కోలుకోవాలని దేవుడ్ని ప్రార్థించారు. వైసీపీ సీనియర్ నేతల గొలగాని శ్రీనివాసరావు , వార్డు అధ్యక్షులు నేదురు సత్యనారాయణ, వార్డ్ బీసీ సెల అధ్యక్షులు బోన్ శ్రీను, స్థానిక పార్టీ నేతలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌ను బలపరుస్తూ ఓటరు నమోదు

అల్లిపురం, నవంబర్ 9, ప్రభాతవార్త

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికార ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ అభ్యర్థిత్వానిన బలపరుస్తు విశాఖ జిల్లా కోర్టు ఎదురుగా 3వ రోజు ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిర్వఘన్నంగా న్యాయవాదలు కొనసాగిస్తున్నారని రాష్ట్రబార్ కౌన్సిల్ సభ్యుడు బైపా అరుణ్‌కుమార్ పేర్కొన్నారు. న్యాయవాదులు గ్రాడ్యుయేట్‌లు పట్టభద్రలు, ఇంతవరకు తమ పేర్లను నమోదు చేసుకొనివారు శిబిరానికి విచ్చేసి రిజిస్టార్ చేసుకోవాల్సిందిగా బైపా అరుణ్‌కుమార్ తెలిపారు. ఈకార్యక్రమంలో న్యాయవాదులు వాగుపల్లి చిన్నారావు, గుడిపల్లి సుబ్బారావు, గంట్యాండ నిర్మల కె ఎస్ ఎస్ శ్యామ్, దేవుపల్లి రీనాకుమారి, లండా అతిన్, టివి రమణ, కాళ్ళ వెంకటరమణ నాగుకుమారి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## యువతీ యువకులకు ఆరు నెలలు ఉచిత శిక్షణ

### శిక్షణ అనంతరం ఉద్యోగ, ఉపాధి అవకాశాలు

పాడేరు,నవంబర్ 9,ప్రభాతవార్త

డిప్లొమా,ఇంజనీరింగ్ విద్య పూర్తి చేసి ఖాళీగా ఉన్న అభ్యర్థులకు ఆరు నెలలు పాటు రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ,ఎంఎస్‌ఎంఈ టెక్నాలజీస్ సెంటర్ ద్వారా అచ్చుతాపురం,గాజువాక ప్రాంతం సింధియాలో ఈ శిక్షణా తరగతులు నిర్వహించనున్నారు.విద్యార్హత కలిగిన అర్హులకు ఉచితంగా శిక్షణా ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పించనున్నారని ఈ అవకాశాన్ని డిప్లొమా,ఇంజనీరింగ్ చదివి ఖాళీగా ఉన్న యువతీ యువకులు సద్వినియోగ ం చేసుకోవాలని నిర్వాహకులు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.స్కిల్ కాలేజీ ద్వారా శిక్షణ పొందిన యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు పక్కాగా కల్పించడం జరుగుతందని నిర్వాహకులు స్పష్టం చేసారు.ఈ ఆరు నెలలు శిక్షణా సమయంలో అభ్యర్థులకు ఉచితంగా భోజం సదుపాయంతో పాటు వసతి సౌకర్యం కూడా కల్పించనున్నామని నిర్వహాకులు పేర్కొన్నారు. ఈనెల 15వ తేదీ నుంచి శిక్షణా తరగతులు ప్రారంభం కానున్నాయని ఆసక్తి గత యువతీ యువకులు ముందుగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని ఈ శిక్షణకు సంబందించిన పూర్తి వివరాలు కోసం సెల్ నెంబర్ 9491786463 సంప్రదించాలని పిట్ట నవీన్ విజ్ఞప్తి చేసారు.యువతీ యువకులు శిక్షణను సద్వినియోగం చేసుకొని ఉపాధి అవకాశాలు పొందాలని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి పిలుపు నిచ్చారు.

## ఇరువాడ సచివాలయం పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం

### -యలమంచిలి శాసనసభ్యులు యువి రమణమూర్తిరాజు





యలమంచిలి, నవంబర్ 9, ప్రభాతవార్త

అచ్చుతాపురం,మండలం ఇరువాడ సచివాలయంలో ఇరువాడ గ్రామం లో యలమంచిలి శాసనసభ్యులు యు వి రమణమూర్తి రాజు, మాజీ డిసిసిబి చైర్మన్ యు.సుకుమార్‌వర్మ (తేజ) గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో ప్రతి ఇంటికీ తిరుగుతూ జగనన్న మూడేళ్ల పాలనలో వారి కుటుంబాలకి అందిన లబ్ధి గురించి వివరించారు. గ్రామ ప్రజలు ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలు ద్వారా సంతృప్తిగా ఉన్నామని తెలియజేశారు. గ్రామంలో కొంతమంది ప్రజలువ ఎమ్మెల్యే దృష్టికి పలు సమస్యలను తీసుకువచ్చిన పలు సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అదికారులకు ఆదేశించారు. కార్యక్రమం అనంతరం వాలంటీర్లకు సచివాలయ సిబ్బందికి ఏర్పాటు చేసిన వసమావేశంలో వాలంటీర్ల పనితీరును అభినందిస్తూ ఎమ్మెల్యే సొంత నిదులతో వాటర్ ప్రూఫ్ బాగ్స్‌ను వాలంటీర్లుకు అందించారు. ఈ కార్య క్రమంలో ఎలమంచిలి నియోజకవర్గం ప్రజాప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాన మంత్రి, ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయండి

### ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కెకె రాజు పిలుపు





అల్లిపురం, నవంబర్వ 9, ప్రభాతవార్త

ఈనెల 11, 12 తేదీల్లో విశాఖ విచ్చేయుచున్న ప్రధాన మంత్రి నరేంద్రమోదీ , రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి పర్యటన విజయవంతం చేయాలని విశాఖ ఉత్తర నియోజకరవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు అన్నారు. ఈమేరకు విశాఖ ఉత్తర నియోజకవర్గం అక్కయ్యపాలెం సాధిఖానా కళ్యాణమండపంలో జీవీఎంసీ అధికారులు, నియోజకవర్గం కార్పొరేటర్లు, ముఖ్య నాయకులుతో కలిసి బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమంలో శాషన మండలి సభ్యురాలు వరుదు కళ్యాణి, జోనల్ కమిషనర్లు, ఆర్‌జివి క్రిష్ణ, విజయలక్ష్మి, ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాస్, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకర్రావు, స్టాండింగ్ కమిటీ మెంబర్స్ సారిపిల్లి గోవింద్, బర్కత్ ఆలీ, కార్పొరేటర్లు కె అనిల్‌కుమార్‌రాజు, సాడి పద్మారెడ్డి, ఆళ్ల లీలావతి శ్రీనివాస్, పి ఉషశ్రీ, కె కామేశ్వరి, రెయ్యి వెంకటరమణ, చల్ల రజిని,ఈశ్వరరావు, కె వి యస్ శశికళ, కోఆప్షన్ సభ్యులు సేనాపతి అప్పారావు, వార్డు అధ్యక్షులు నీలి రవి, పీలా వెంకటలక్ష్మి, గుజ్జు వెంకటరెడ్డి, పైడి రమణ, కె పి రత్నాకర్, దుప్పలపూడి శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్లు, బులుసు జగదీష్ పోతు సత్యనారాయణ, డైరెక్టర్లు ఏపిడిలు, సిఓలు, ఆర్‌పిలు, తదితరులు పాల్గొన్నారు.

## వ్యాక్సిన్లపై అశ్రద్ధ వహించొద్దు ... వరల్డ్ ఇమ్యూనైజేషన్ డే నేడు



గాజువాక, నవంబర్9, ప్రభాతవార్త

మనజాతిపై భారీ ప్రభావాన్ని చూపిన కొన్ని ఆవిష్కరణలు ఉన్నాయి. వాటిలో టీకాలు కూడా ఒకటి. భారతదేశంలో అధిక సంఖ్యలో పిల్లలు ఉన్నారు. దేశంలో ప్రతి వెయ్యి మందిలో 30మంది 5ఏళ్ల లోపు చిన్నారులు మరణిస్తున్నారు. ఇది ప్రపంచ జనాభాలో ఐదవ వంతు దోహదం చేస్తుంది. 5ఏళ్లలోపు మరణాలలో సింహభాగం వ్యాక్సిన్‌ల ద్వారా నివారించగల అంటువ్యాధుల వల్ల సంభవిస్తుంది. ఈ ప్రాణాంతక ఇన్ఫెక్షన్ల నుండి రోగ నిరోధక శక్తిని రక్షణను అందించడంలో సకాలంలో టీకాలు సహాయపడతాయి. ప్రసిద్ధ పదబంధం నివారణ కంటే నిరోధన ఉత్తమం. వ్యాక్సిన్లు వేసిన తరువాత పిల్లలకి ఇన్ఫెక్షన్ వచ్చినప్పటికీ తీవ్రత చాలా తక్కువగా ఉంటుంది.వ్యాక్సిన్‌లు యాంటిజెన్ అని పిలవబడే బ్యాక్టీరియా లేదా వైరస్‌లో వ్యాధికి కారణమయ్యే భాగాన్ని కలిగి ఉంటాయి. మానవ శరీరంలోకి ప్రవేశించినప్పుడు ఇది రక్షత ప్రతిరోధకాలను ఉత్పత్తి చేయడానికి రోగనిరోధక వ్యవస్థను ప్రేరేపిస్తుంది. యాంటీబాడీ ఉత్పత్తి తదుపరి మోతాదులలో పెరుగుతుంది, రోగనిరోధక జ్ఞాపకశక్తి ద్వారా తదుపరి ఇన్ఫెక్షన్లతో కూడా పెరుగుతుంది.చాలా అభివృద్ధి చెందుతున్న దేశాలలో వ్యాధి నిరోధక టీకాల రేటు చాలా తక్కువగా ఉంది. అంతర్జాతీయ ఆరోగ్య సంస్థ యూనిసెఫ్ చాలా అభివృద్ధి చెందుతున్న దేశాలకు వ్యాక్సిన్‌ల పంపిణీ పెంచడానికి సహాయం చేస్తున్నాయి. భారతదేశంలో క్షయ, పోలియో, హైపటైటిస్ బి, డిఫ్తీరియా, పెర్టుసిస్, ధనుర్వాతం, ఇన్‌ఫ్లుఎంజా, మీజిల్స్, గవదబిళ్లలు వంటి ఇన్‌ఫెక్షన్‌లకు కారణమయ్యే చాలా ప్రధాన వ్యాధులు జాతీయ ఇమ్యునైజేషన్ షెడ్యూల్‌లో ఉన్నాయి. రోటా వైరల్ వ్యాక్సిన్, న్యూమోనియాకు వ్యతిరేకంగా టీకాలు కూడా ఇటీవల జాతీయ టీకా షెడ్యూల్‌లో చేబడ్డాయి, చిన్న పిల్లల మరణాలకు ప్రధాన కారణాలైన తీవ్రమైన డయేరియా, న్యూమోనియాల నుండి ఇవి రక్షిస్తాయి.తమ పిల్లలకు టీకాలు వేయడం ప్రతి తల్లిదండ్రుతు తప్పనిసరి కర్తవ్యం అయితే, చాలా మంది తల్లిదండ్రులు టీకాల పట్ల ఉన్న అపోహల వల్ల భయంలో ఉన్నారు. దీని వల్ల లక్షలాది మంది పిల్లలు ఇప్పటికీ వ్యాధి నిరోధక శక్తిని పొందలేదు. యాంటీ వ్యాక్సిన్ ప్రచారకర్తల సంఖ్య కూడా పెరుగుతుంది. అంటు వ్యాధులను పదే పదే నిర్మూలించడంలో రోగనిరోధకత నిరూపితమైన సాధనం. లక్షలాది మంది మరణాలకు కారణమైన స్మాల్ పాక్స్ నిర్మూలించబడింది. అదే విధంగా పోలియో కూడా తొలగిపోతుంది.టీకాల గురించి కిమ్స్ ఐకాన్ ఆసుపత్రిలో కన్సల్టెంట పీడియా ట్రిషన్ వైద్యులు డాక్టర్ మనోజ్‌కుమార్‌ని అడగగా టీకాలు ప్రజలను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడ్డాయి. మాశూచికి వ్యతిరేకంగా వ్యాక్సిన్ నుండి కోవిడ్-19 నిరోధించడానికి ఉపయోగించే తాజా వ్యాక్సిన్ వరుకు గమనిస్తే తెలుస్తుందని అన్నారు. 2022 ప్రపంచ ఇమ్యునైజేషన్ డే థీమ్ అందరికీ లాంగ్ లైఫ్ వ్యాక్సిన్‌లు మనం సుదీర్ఘమైన సంతోషకరమైన, ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపడాన్ని సాధ్యం చేస్తాయి.

### మోడీ, జగన్‌ల సభను

## విజయవంతం చేయండి

గాజువాక, నవంబర్9, ప్రభాతవార్త



ఈనెల 12వ తేదీన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాలను శంకుస్థాపన కై విశాఖ విచ్చేస్తున్న సందర్భంగా ఏయూ గ్రౌండ్‌లో బహిరంగ సభ జరపబడుతుంది. ఈ సభకు 68వ వార్డు నుంచి జన సమీకరణకై వార్డు వైసీపీ నాయకులతో వార్డు ఇంచార్జి గుడివాడ లతీష్ సమావేశమయ్యారు. మోడీ, జగన్మోహన్‌రెడ్డిల సభను విజయవంతం చేయాలని కోరారు.

## అథ్లెట్స్ పోటీల ట్రోఫీలను ఆవిష్కరించిన కెఎన్‌ఆర్

గాజువాక, నవంబర్9, ప్రభాతవార్త



గాజువాక పాతకర్ణవానిపాలెం బీజెపి నేత కరణంరెడ్డి నర్సింగరావు క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర స్థాయి అత్లెట్స్ పోటీల ట్రోఫీలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నర్సింగావు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న త్రోబాల్, లాంగ్ జంప్, రన్నింగ్, వాకింగ్ వంటి క్రీడలు 30ఏళ్ల పైబడి 100యేళ్లలోపు ఉన్న వారు 6వందల మంది పాల్గొంటున్నారని గెలుపొందిన వారికి అసోసియేషన్ తరుపున మెడల్, సర్టిఫికేట్లు ప్రధానం చేస్తామని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మంగ వరప్రసాద్, ఉపాధ్యక్షుడు పేర్ల సత్యారావు తదితరులు పాల్గొన్నారు.

## పెదలబుడు పంచాయితీ అభివృద్ధికి సహకరించాలని కలెక్టర్‌కు సర్పంచ్ వినతి

అరకులోయ, నవంబర్ 9, ప్రభాతవార్త



అరకులోయ మండలంలోని పెదలబుడు మేజర్ పంచాయతీ అభివృద్ధికి అన్ని విధాలుగా సహకరించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ కు పంచాయతీ సర్పంచ్ పెట్టెలి దాసుబాబు వినతి పత్రం ద్వారా కోరారు. బుధవారం అరకులోయ పర్యటనకు విచ్చేసిన జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ను సర్పంచ్ దాసుబాబు ప్రత్యేకంగా కలుసుకుని పంచాయతీ అభివృద్ధికి సహకరించాలని కోరారు. అలాగే పలు సమస్యలును కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్ళారు. ముఖ్యంగా పంచాయతీ లో నిరుద్యోగులకు ఉపాది కల్పించిందేకు గాను, అలాగే అరకులోయ లో ట్రాఫిక్ ను నియంత్రించడంలో బాగంగా వాహనాల పార్కింగ్ కు గాను పంచాయతీకి కొంత స్థలాన్ని కేటాయించాలని సర్పంచ్ కోరారు. అలాగే మినీ జేసిబి కొనుగోలు కొరకు నిధులు కేటాయించాలని కోరినట్లు తెలిపారు. దీనికి కలెక్టర్ సుమిత్ కుమార్ సానుకూలంగా స్పందించినట్లు సర్పంచ్ దాసుబాబు చెప్పారు. వినతి పత్రం అందించిన వారిలో టిడిపి నాయకుడు నాగరాజు ఉన్నారు.

## అల్లూరి జిల్లాలో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు

### ఆసరా టెలి హెల్త్ సెంటర్‌లో ఆల్ట్రా సౌండ్ స్కానింగ్ మిషన్ సేవలు ప్రారంభం -కలెక్టర్ సుమిత్ కుమార్

అరకులోయ, నవంబర్ 9, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా లో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అన్నారు. బుధవారం అరకులోయ లో పర్యటించన కలెక్టర్ స్థానిక పిరమల్ స్వాస్థ్య ఆసరా టెలి హెల్త్ సెంటర్ లో ఆల్ట్రా సౌండ్ స్కానింగ్ మిషన్ ను అరకులోయ శాశన సభ్యులు చెట్టి ఫాల్గుణ తో కలిసి ప్రారంభిచారు. ఈ సందర్భంగా కలెక్టర్ సుమిత్ కుమార్ విలేకరులతో మాట్లాడుతూ అల్లూరి జిల్లాలో గిరిజనులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఆసరా టెలి హెల్త్ సెంటర్ లో నూతనంగా ప్రారంభించిన ఆల్ట్రా సౌండ్ స్కానింగ్ మిషన్ ద్వారా ఎన్నో ఉపయోగాలున్నాయని చెప్పారు. దీని ద్వారా బిడ్డ కదిలికలు తెలుసుకోవచ్చని, అలాగే ప్రసవం తేదీని కూడా తెలుసుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. నెలకు 5 వందల నుండి 6 వందల వరకు స్కానింగ్ చేయడం జరుగుతుందని చెప్పారు. ఒక సోనోగ్రాఫర్, ఒక రేడియాలిజిస్ట్ విశాఖ నుండి ఇక్కడకు తీసుకువచ్చి సర్వీస్ అందిస్తారని తెలిపారు. గైనకాలిజిస్ట్ కూడా అవసరమైనపుడు ఇక్కడకు వచ్చి సేవలు అందిస్తారని తెలియజేసారు. కాగా అల్లూరి జిల్లాలోని సిహెచ్‌సి, పిహెచ్ సిల్లో కూడా ఇటువంటి మిషన్ లు ఉన్నాయని, అయితే రేడియాలిజిస్ట్ లు లేకపోవడం వలన పరీక్షలు జరగడం లేదని చెప్పారు. దీనిపై ప్రభుత్వానికి కూడా నివేదికను అందిస్తున్నామన్నారు. కాగా సిహెచ్‌సి, పిహెచ్‌సి ల్లో మెరుగైన వైద్య సేవలు అందివ్వడమే లక్ష్యమని చెప్పారు. అంతకు ముందు స్థానిక పిరమల్ స్వాస్థ్య ఆసరా టెలి హెల్త్ సెంటర్ లో ఆల్ట్రా సౌండ్ స్కానింగ్ మిషన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆసరా జిఎం స్వర్ణలత కలెక్టర్ సుమిత్ కుమార్, ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ కు ఆసరా ద్వారా అందిస్తున్న సేవలును తెలియజేసారు. కాగా అరకులోయలో 2010 లో ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో పెదలబుడు మేజర్ పంచాయతీ సర్పంచ్ పెట్టెలి దాసుబాబు, ఆసరా మేనేజర్లు కె బాస్కర్, జి వంశీ కృష్ణ, తహసీల్దారు వేణుగోపాల్, ఎంపిడిఓ వెంకటేష్, వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సిఎం జగన్మోహన్ రెడ్డి పాలనలో గిరిజన గ్రామాల అభివృద్ధి

### చినలబుడు పంచాయితీలో గడప గడపకు మన ప్రభుత్వం : ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ

అరకులోయ, నవంబర్ 9, ప్రభాతవార్త



రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో గిరిజన గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని అరకులోయ శాశన సభ్యులు చెట్టి ఫాల్గుణ అన్నారు. బుధవారం మండలంలోని చినలబుడు పంచాయతీ పరిదిలోకి వచ్చే చిలనబుడు, మంజగుడ, పకనకుడి, హట్టగుడ గ్రామాల్లో ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. దీనిలో బాగంగా 372 ఇళ్ళను ఎమ్మెల్యే సందర్శించి ప్రభుత్వ సంక్షేమ పథకాలును వివరించి, అర్హులైన లబ్ధిదారులకు ఆ పథకాలు అందుతున్నాయా ? లేదా ? అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ మాట్లాడుతూ గిరిజన గ్రామాల అభివృద్ధికి వైసీపీ ప్రభుత్వం పెద్ద పీఠ వేసిందన్నారు. సిఎం జగన్మోహన్ రెడ్డి పాలనలో గిరిజన ప్రాంతంలో మౌళిక సదుపాయాలు అందుబాటులోకి వచ్చినట్లు తెలిపారు. నవరత్నాలు అమలుతో ఆదివాసీలు ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. రహదారులు, వంతెనలు నిర్మాణాలు జరుగుతున్నాయని, సిసి రోడ్డు ఏర్పాటు శర వేగంగా జరగుతున్నాయని తెలిపారు. అదే విదంగా ఆదివాసీల సమస్యలు పరిష్కారానికి ముఖ్యమంత్రి ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తున్నట్లు తెలియజేసారు. అల్లూరి జిల్లా అరకులోయ నియోజకవర్గం పరిదిలో అభివృద్ధి పను లు కొరకు 60 కోట్లు రూపాయిలు నిధులు విడుదలయ్యాయని, అలాగే మరో రెండు లక్షల రూపాయిలు ఎమ్మె ల్యే నిధులును అభివృద్ధి పనులకు కేటాయిస్తున్నట్లు ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ తెలిపారు. కాగా గడప గడప కు మన ప్రభుత్వం కార్యక్రంలో బాగంగా గ్రామాల్లో పర్యటిస్తున్న ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ కు ఆయా గ్రామాల గిరి జనులు ఘన స్వాగతం పలుకుతున్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, వివిద శాఖ అధికారులు పాల్గొన్నారు.

## ఏజెన్సీలో కాఫీ అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా ముందుకు

### కేంద్ర కాఫీ బోర్డు సభ్యులు కురుసా ఉమామహేశ్వరరావు

పాడేరు,నవంబర్ 9,ప్రభాతవార్త



అల్లూరి జిల్లా పాడేరు డివిజన్ పరిధిలో గల 11 మండలాల్లో కాఫీ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అలాగే కాఫీ బోర్డులో నెలకొని ఉన్న పలు సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వ కాఫీ బోర్డు మెంబర్ కురుసా ఉమా మహేశ్వరరావు అన్నారు. బుధవారం పాడేరు మండలం మినుములూరు కేంద్ర కాఫీ బోర్డు కార్యాలయంలో బోర్డు డిప్యూటీ డైరెక్టర్ జయంతి గోస్ ఆధ్వర్యంలో మినీ కాఫీ బోరు సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిధులుగా కాఫీ బోర్డు సభ్యులు కురుసా ఉమామహేశ్వరరావు,జయత్తి ప్రభాకర్,తాంగుల విశ్వనాధం హాజరయ్యారు.ఈ సందర్భంగా జరిగిన మినీ కాఫీ బోర్డు సమావేశంలో కేంద్ర కాఫీ బోర్డు సభ్యులు కురుసా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ కాఫీ అభివృద్ధికి ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్లాలన్నారు.కాఫీ అభివృద్ధికి ఏజెన్సీ 11 మండలాల్లో చర్యలు తీసుకోవాలని సభ్యులు కురుసా ఉమామహేశ్వరరావు కోరారు.ఈ సమావేశంలో కాఫీ అభివృద్ధి కి చేపడుతున్న చర్యలు తదితర అంశాలపై సుధీర్ఘంగా చర్చించారు.ఈ సమావేశంలో మినుములూరు కాఫీ బోర్డు ఎస్ఎల్‌ఓ విష్ణు,జెఎల్‌ఓరమణ,ఈఎల్ రమేష్,కాఫీ రైతులు,సిబ్బంది పాల్గొన్నారు.

